KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| --- | --- | --- |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

సోమవారం 1 జూన్ 2026 పేజీలు 16



# బీజేపీ నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోంది

- యువశక్తితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం
- విభజన పేరుతో పార్టీపై విషం చిమ్ముతున్నారు
- క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఏకతాటిపైకి వస్తాం
- తర్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తా..
- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యతే పార్టీ విజయానికి నాంది
- రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంరి నాగరాజు
- మనసులోమాట ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూ

**మనసులోమాట అమరావతి బ్యూరో:** కేంద్రంలోని బీజీపీ ప్రభుత్వం 12 ఏళ్లుగా పరిపాలనలో ఉంటూ.. నిరుద్యోగులను మోసం చేస్తోంది. విభజన పేరుతో కాంగ్రెస్‌పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో బలిపశువును చేశారు. పార్టీని అంటిపెట్టుకొని పదవులు సాధించిన వారు నోరు మెదపడం లేదు. తమ స్వార్థంకోసం పని చేసినవారే తప్ప.. పార్టీకోసం పని చేయలేదని తేలిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ జెండాను మళ్లీ రెపరెపలాడిస్తాం.

..మిగతా 2లో

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

## కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్యుతరావు




**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :** ప్రభుత్వానికి, సమాజానికి జర్నలిస్టులే వారధులని, అటువంటి వారి సంక్షేమమే లక్ష్యంగా కంచర్ల మీడియా గ్రూప్ ను ఏర్పాటు చేయడమైనదని మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. విజయనగరంలోని ఒక ప్రైవేటు హోటల్ ఆదివారం కంచర్ల మీడియా గ్రూప్ కు చెందిన 'మనసులో మాట' దినపత్రిక ఉత్తరాంధ్ర విలేకరుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అచ్చుతరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విలేకరుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి కళ్లు, చెవులు వాళ్లేనని, అటువంటి వ్యక్తులు క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. సమాజ బాగు కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం పరితపిస్తున్న విలేకరుల వ్యక్తిగత జీవితాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు.

..మిగతా 2లో




### జాతీయ అథ్లెటిక్స్‌లో పల్నాడు కెరటం 'నాగరవీంద్ర'కు స్వర్ణ పతకం!

- ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యమంటున్న దళిత ఆణిముత్యం.

3

### భగ్గుమంటున్న పెట్రో ఉత్పత్తి ధరలు..

కుదేలవుతున్న సామాన్యుడు




3




### మంగళగిరిలో యాదవ మహా ధర్నా

- రూ.6 వేల కోట్ల నిధులు, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్

**మంగళగిరి జూన్ 1(మనసులో మాట ):** యాదవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ వర్గ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాసరావు యాదవ్ విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో పాటు రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. యాదవుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో

..మిగతా 3లో



### ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు

- వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన అభిమానులు
- త్వరలోనే నరసరావుపేటలో కృష్ణ విగ్రహ ఏర్పాటు: యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు

2

మనసులోమాట

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**

స్థానిక చిలకలూరిపేట రోడ్డులోని 'అమ్మనాన్నల ప్రేమాలయం' వృద్ధాశ్రమంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పల్నాడు జిల్లా & టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండి.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మా ప్రియతమ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ భౌతికంగా మనకు దూరమై సుమారు నాలుగేళ్లు కావస్తున్నా ఆయనపై ఉన్న అభిమానం మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.ఆయన జ్ఞాపకార్థం నరసరావుపేట పట్టణంలో త్వరలోనే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించాం.మన పట్టణంలో ఆర్థికంగా స్థిరపడిన కృష్ణ సీనియర్ అభిమానులు చాలా మంది ఉన్నారు. వారందరి సహకారంతో త్వరలోనే విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి. కొండలరావు, పద్మాలయ వేణు, లింగంగుంట్ల రాములు, షేక్ నబీబాజీ, ఎన్. గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ, శ్రీనివాసరావు, ఎన్. జయకృష్ణ, షేక్ మీరావలి, డప్పు చంద్రశేఖర్, కుక్కల పౌలు, సాగర్, కె. రమేష్, ప్రిన్స్ బాషా, బాల స్వామి మరియు ఆశ్రమ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)




ఈ పరిస్థితుల్లో వారికి కొంత చేదోడుగా ఉండేందుకు తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఈ రంగంలో అడుగుపెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కంచర్ల టీవి, మనసులో మాట దినపత్రిక రూపకల్పన జరిగిందన్నారు. విలేకరులందరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పనిచేస్తూ సమాజాభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అటువంటి విలేకరుల సంక్షేమానికి తానెప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర బ్యూరో చీఫ్ జోగినాయుడు మాట్లాడుతూ విలేకరులు సమాజ శ్రేయస్సుతో పాటు, సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. మనసులో మాట విజయనగరం జిల్లా ప్రతినిధి టి.వి. రమణ మూర్తి మాట్లాడుతూ తాము చేస్తున్న సంస్థ అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేయడం ద్వారా తమ అభివృద్ధికి రాచబాట వేసుకోవచ్చని తెలిపారు. సమావేశం చివరిలో విలేకరులకు ఎమ్డీ అచ్చుతరావు సత్కరించారు. విలేకరుల సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్డీ అచ్చుతరావును విలేకరుల బృందం సముచిత రీతిన సన్మానించింది. ఈ సమావేశంలో విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రతినిధులు, విలేకరులు పాల్గొన్నారు.

# బీజేపీ నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోంది








(మొదటి పేజీ తరువాయి)

2029 నాటికి బీజేపీకి తగిన గుణపాఠం నేర్పించడమే లక్ష్యంగా బీసీల ఐక్యతను చూపిస్తాం.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం. కాంగ్రెస్ పునరుజ్జీవం కోసం కంకణం కట్టుకొని ముందుకు సాగుతా... రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు పార్టీ జాతీయస్థాయి నేతలతో సమావేశాలు నిర్వహించి యువతను కాంగ్రెస్‌పార్టీ వైపు మళ్లిస్తాం.. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తా.. రాష్ట్రంలో షర్మిళమ్మ ఆలోచనా విధానం.. నాయకత్వం బాగుంది.... మనసులోమాట ప్రత్యేక ఇంటర్వ్యూలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠి నాగరాజు దేశ రాజకీయ చరిత్రలో బీసీలు, రైతులు, కార్మికులు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు, యువత, మహిళలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. కానీ గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధి పేరుతో ఎన్నో హామీలు ఇచ్చి, ఆచరణలో మాత్రం వారిని తీవ్రంగా నిరాశపరిచిందని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠినాగరాజు వ్యాఖ్యానించారు. ఆదివారం మనసులోమాట ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు "సబ్కా సాథ్ – సబ్కా వికాస్" అంటూ అందరికీ సమాన న్యాయం చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ గారు, బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ 12 సంవత్సరాల కాలంలో బీసీలకు లభించిన ప్రయోజనాల కంటే ప్రచారం ఎక్కువగా కనిపించిందని నాగరాజు విమర్శించారు. దేశంలో బీసీల అసలు జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని అనేక రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, మేధావులు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. బీసీల జనాభా, వారి సామాజికఆర్థిక పరిస్థితులపై పూర్తి సమాచారం లేకుండా వారి అభివృద్ధికి సరైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠి నాగరాజు నిలదీశారు. ఇంకోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించే ప్రధాన మార్గం. కానీ ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా రిజర్వేషన్ల అవకాశాలు కూడా క్రమంగా తగ్గిపోతున్నాయనే ఆందోళన ప్రజల్లో పెరుగుతోందన్నారు. దేశ యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుకున్న యువతకు స్థిరమైన ఉపాధి లేకపోవడం, పోటీ పరీక్షల నిర్వహణలో వివాదాలు, నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. రైతుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. ఎరువులు, విత్తనాలు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరిగిపోయాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, నాయీ బ్రాహ్మణ, మత్స్యకారులు, గౌడలు, యాదవులు, రజకులు, విశ్వబ్రాహ్మణులు వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్రంగా పోరాడుతున్నారని శౌంఠి నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా మతాన్ని, భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రజల మధ్య ఐక్యతను పెంచాల్సిన ప్రభుత్వాలు విభజన రాజకీయాలకు దూరంగా ఉండాలని మేము కోరుతున్నాం. దేశ ప్రజలు ఇప్పుడు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారు. ప్రచారానికి, వాస్తవ అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గుర్తిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల జీవన వ్యయం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఐక్యత కోసం పెద్ద ఎత్తున ఉద్యమాత్మక కార్యక్రమాలు చేపట్టబోతోంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా ఓబీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, నియోజకవర్గ చైర్మన్లు, నియోజకవర్గ వైస్ చైర్మన్లు, మండల చైర్మన్లు, మండల వైస్ చైర్మన్లు, మహిళా ఓబీసీ చైర్మన్లు, మహిళా ఓబీసీ వైస్ చైర్మన్లతో కూడిన బలమైన సంస్థాగత నిర్మాణం పూర్తయింది.రాబోయే రోజుల్లో గ్రామ కమిటీలు, వార్డ్ కమిటీలు కూడా పూర్తిచేసి రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బీసీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో అనుసంధానం చేయబోతున్నాం. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు, సామాజిక న్యాయం కోసం మరింత బలంగా పోరాటం చేయబోతున్నామని శౌంఠి నాగరాజు ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మార్గదర్శకత్వంలో ఓబీసీ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మరింత చురుకుగా పని చేస్తుంది.

# జాతీయ అథ్లెటిక్స్‌లో పల్నాడు కెరటం 'నాగ రవీంద్ర'కు స్వర్ణ పతకం!

- **ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యమంటున్న దళిత ఆణిముత్యం.**

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**

పంజాబ్ రాష్ట్ర స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ & కాశ్మీర్‌లో మే 26 నుండి 28 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన '6వ యూత్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ నేషనల్ ఛాంపియన్‌షిప్' లో పల్నాడు జిల్లాకు చెందిన అథ్లెట్ జొన్నలగడ్డ నాగ రవీంద్ర అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఎంతోమంది అథ్లెట్లు పాల్గొన్న ఈ పోటీల్లో 200 మీటర్ల రన్నింగ్ విభాగంలో నాగ రవీంద్ర ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని ముద్దాడాడు. నాగ రవీంద్ర ప్రతిభ చాటడం ఇది మొదటిసారేం కాదు. గత ఏడాది (2025) జూలైలో నేపాల్ వేదికగా జరిగిన ఐదు దేశాల అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి, 200 మీటర్ల రన్నింగ్‌లోనే గోల్డ్ మెడల్ సాధించి దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. దీనితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ అనేక బంగారు పతకాలను సాధించి తన ట్రాక్ రికార్డును ఘనంగా చాటుకున్నాడు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన నాగ రవీంద్ర, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, తన పట్టుదలతో ఈ స్థాయికి ఎదిగాడు. ఈ సందర్భంగా విజేత నాగ రవీంద్ర మాట్లాడుతూ "ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి పోటీలో నన్ను మానసికంగా, నైతికంగా ప్రోత్సహిస్తున్న నా స్నేహితులకు, బంధువులకు మరియు మా గ్రామస్థులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే 2028 ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున 200 మీటర్ల విభాగంలో పాల్గొని దేశానికి బంగారు పతకం తీసుకురావడమే నా ఏకైక లక్ష్యం. ప్రభుత్వం లేదా దాతలు ఎవరైనా నన్ను ఆర్థికంగా ప్రోత్సహించి, చేరదీస్తే దేశం గర్వించేలా ఒలింపిక్ పతకం సాధించి తీరుతాను" అని ధీమా వ్యక్తం చేశాడు.అత్యంత ప్రతిభావంతుడైన నాగ రవీంద్ర జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గురవాయపాలెం గ్రామస్థులు, పల్నాడు జిల్లా క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో అతను మరిన్ని ఎత్తులకు ఎదగాలని, ప్రభుత్వ పెద్దలు ఈ గ్రామీణ ప్రాంత క్రీడాకారుడిని ఆదుకోవాలని కోరుతున్నారు.



# రహదారి విస్తరణ పనులకు శ్రీకారం

**రేపల్లె మే 31 మనసులోమాట**

ప్రజల సౌకర్యార్థం రహదారుల అభివృద్ధికి ఓటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు 40 కోట్లతో ప్రారంభమైన రహదారి విస్తరణ పనులకు పట్టణంలో కూడా రహదారి విస్తరణ పనులను చేయనున్నట్లు ఆయన తెలియజేశారు

# భగ్గు మంటున్న పెట్రోల్,గ్యాస్, నూ నె,నిత్యా వసర ధరలు..

**చిలకలూరిపేటమే 31 మనసులో మాట**



సామాన్యుల ఇంటి బడ్జెట్ తల కిందులవుతోంది. ఓ వైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భగ్గుమంటున్నాయి, మరో వైపు నిత్యా వసర సరుకుల ధరలకు రెక్కలొచ్చాయి. కూర గాయలు ధరలు మాంసం,చివరికి కోడి గ్రుడ్డు ధరలు సైతం పెరగడంతో సామా న్యుడి జీవనం అస్తవ్యస్తమౌతుంది. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటి బడ్జెట్ గతంలో రూ.15 వేలు ఉంటే ప్రస్తుతా నికి రూ. 22 నుంచి 25 వేలు అవు తుంది. (ఇంటి అద్దె 4 వేలు, కరెంట్ బిల్లు 1500 వందలు,బియ్యం 25 కె.జి. 1700 వందలు, నూనెలు 10 జె.జీ.లు 1500 వందలు, కూరకా యలుమాంసంతో 2 వేలు, స్కూ ల్ ఫిజులు ఆటో, బస్సు ఛార్జీలు క లుపుకుని 4 వేలు, పాలు ఒక లీట ర్ 90 రూ.చొప్పున 2700 వందలు మోటార్ సైకిల్ ఖర్చు వెయ్యి, సెల్ ఫోన్ రిచార్జ్ 2 ద్దరికి 2 వేలు,ఇతర ఖర్చులు 3 వేలు) ప్రస్తుతం మరో రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకూ పెరిగి 22 నుంచి 25 వేలు దాకా అవుతున్నాయి. దింతో ప్రతి కుటుంభం 7 నుంచి 8 వేలు అప్పుల్లో ఉంటుంది. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకుఅనుగుణంగా ప్రజల వేతనాలు పెరగక పోవడంతో (భవన నిర్మాణ కార్మికుని రోజు వారీ వేతనం 850 రూపాయలు 20 రోజులు పని దినాలు లెక్క వేస్తే 17000 మిగిలినవి అప్పు చేయాల్సి వస్తుంది.) కొనుగోలు శక్తి పడిపోతోంది. పెట్రోల్, గ్యాస్,నిత్యా వసరాలు,కూరగాయలు అన్నిటి పై నా ఆదనంగా వెచ్చించక తప్పటం లేదు.దీని వల్ల చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, ప్రయివేట్ రంగంలో పని చేసే కార్మి కులు,రోజువారీ వేతన జీవుల పరిస్థితి దయ నీయంగా మారింది.ఇంటి అద్దెలు,పిల్లల ఫీజులు,విద్యుత్ ఛార్జీలు,పెట్రోల్ భారాలు ఇలా నిర్దిష్టంగా ఉండే ఖర్చులను తగ్గించు కునే పరిస్థితి ఉండదు. అదే విధంగా ఇక తినే తిండి, ఇతర వినో దం వంటి వాటిని తగ్గించు కోక తప్పదనే ఆందోళన వ్యక్త మవుతోంది..భగ్గుమంటున్న పెట్రోల్, గ్యాస్ ధరలు...పెట్రోల్, డీజిల్ రూ. 118కి, డీజిల్ ధర లీటరు రు 105 కు చేరాయి. ఈ నే పథ్యంలో ఆటో ఛార్జీలు పెరిగాయి. కనీస ఛార్జీ రూ. రూ.30కి చేరింది. దీంతో ఆదనంగ నెలకు రూ.300 నుంచి రూ. 600 భారం పడుతుంది. మార్కెట్లో ఏద్ది నా వస్తువు ముట్టు కుంటేనే షాక్ కొ డుతోంది. మొత్తం నిత్యా వసరాల ధరలు ఒకొక్కటిగా అకాశా న్నంటు తున్నాయి. గృహ వసరాలకు విని యోగించే గ్యాస్ కొద్దిరోజుల కిందటే రూ.60 పెరిగింది.నిత్యావసర వస్తు వుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి. నూనె ధరలు సలసల కాగుతున్నాయి. కందిపప్పు,మినపప్పు, మిర్చి,చింతపండు,బెల్లం, పెసర పప్పు ఇలా ప్రతి వస్తువుపైన కిలో రూ.10 రవాణా వ్యయం పెరగ దంతో సరు కులు ధరలు కూడా పెరిగాయి.కిలో బియ్యం రకాన్ని బట్టి రూ. 50 తో మొదలై రూ.70 వరకూ పెరిగాయి. పంచదార కిలో రూ.50కి చేరింది. హోటల్స్, రెస్టారెంట్లలోనూ ధర ప ట్టిక మారి పోయింది. ఓ సాధారణ హోటల్లో ప్రతి ప్లేటుపైనా రూ.15 నుంచి రూ.30 కి వరకూ పెరిగింది. కూరగాయలు ప్రతిది కె.జి.కి 15 నుంచి 20రూ. పెరిగాయి. టమోటా, కొన్ని కూర కాయలు రేట్లు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతా యో తెలియదు.... ధరల నియం త్రణకు చర్యలు చేపట్టాలి...అవుట్ సోర్సింగ్ ఉద్యోగి......నా వేతనం నె లకు రూ. 15 వేలు మించట్లేదు. ఖ ర్చులు మాత్రం రూ.20,22 వేలు దాటు తున్నాయి. పెట్రో ధరలు, నిత్యా వసరాలు, ఇంటి అద్దెలు, స్కూలు ఫీజులు ఇలా ఇంటి బడ్జెట్ మారి పోతోంది. కనీసం అదనగా మ రో రూ. 7 వేల నుంచి రూ.8 వేల వరకూ అప్పు చేయాల్సి వస్తోంది...

**బి.హరికృష్ణ, చిరుద్యోగి..**

రూ. 500 పెట్టిన కూరకాయలు సంచి నిండ టం లేదు. వారానికి రావటం లేదు. గతంలో రూ .500కు సంచి నిండా కూర గాయలు వచ్చేవి. ఇప్పుడా పరిఅ తిథి లేదు.

**భవాని, వ్యవసా య కూలీ, బొప్పడి.**

ఏం తినాలో తెలియటం లేదంటుంది. నిత్యా వసర, నూనెల ధరలు భారీగా ఉ న్నాయి. ఇలా అయితే మా లాంటి పేదవాళ్లం ఏం తిని బతకాలి. సం పాదించిన డబ్బంతా సరుకులకు, ఇతర వాటికే పోతోంది. ప్రభుత్వం ధరలను అదుపులో ఉంచాలి...ఇప్పటికి అయిన ప్రభుత్వం నాయకులు పట్టించుకుని వెంటనే దరలను అదుపు చెయ్యా లంటున్నారు. రేషన్ షాపుల్లో వంట నూనె,కంది పప్పు ఇవ్వా లంటున్నారు.ప్రభుత్వం పెరిగిన రేట్లను భరించి మాములు రేట్లకు సరుకులను ప్రజలకు ఇవ్వాలని నేటి ఖర్చులను గుణంగా కూలి రేట్లను పెంచా లంటున్నారు.

# మంగళగిరిలో యాదవ మహా ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళగిరి పట్టణంలోని విశ్రాలావు హాస్పటల్ వద్ద గల శ్రీ కృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి మహా ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన "చలో మంగళగిరి-యాదవ మహా ధర్నా" విజయవంతమైంది.రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్‌కు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించాలని, అమరావతిలో యాదవ భవన నిర్మాణానికి 10 ఎకరాల స్థలం, రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో యాదవ భవనాలు నిర్మించడంతో పాటు మంగళగిరి పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలని కోరారు.జనాభా నిష్పత్తి ప్రకారం యాదవులకు 35 ఎమ్మెల్యే, 5 ఎంపీ స్థానాలు కేటాయించాలని, యాదవుల జనాభా లెక్కలను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.గొర్రెలు, ఆవులు, గేదెల కొనుగోలుకు పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల వరకు రుణాలు అందించాలని, 50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సీఆర్‌డీఏ పరిధిలో ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు విదేశీ విద్య అభ్యసించే యాదవ విద్యార్థులకు పూర్తి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. యాదవుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.యాదవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఆ వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో ఆ వర్గానికి అందాల్సిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా యాదవుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన బడ్జెట్ కేటాయించి, స్వయం ఉపాధి పథకాలు, రుణాలు, శిక్షణ కార్యక్రమాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే మంగళగిరి పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ప్రభుత్వం యాదవుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.యాదవుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కుమ్మరి రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయలు, జాతీయ అధ్యక్షులు మేకల రాములు, శివరామకృష్ణ యాదవ్, వెంకట గడ్డయ్య యాదవ్, బాలా శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రావు యాదవ్, రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులోమాట



# స్వామి వారి దేవస్థానంలో గాయత్రి హోమం

**భట్టిప్రోలు మే 31 మనసులో మాట**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీహేమ విరలేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం 369వ గాయత్రి హోమం అత్యంత ప్రత్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేల్పూరి వెంకట్రావుసౌజన్య దంపతుల కుమారుడు వేల్పూరీ మణికంఠ చే చదువు కోసం,ఆరోగ్యం కొరకు హోమం చేయడం జరిగినదనీ హోమం నిర్వాహకులు కేవీ రామారావు తెలిపారు. హోమ కార్యక్రమం కౌతరపు పద్మావతి ఝాన్సీ,నాగరాజ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ హోమంలో అల్లం సతీష్,పురం వెంకట నరసమ్మ,శిరం మాధురి,వరలక్ష్మి, కోటిలింగమ్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి మే 31 (మనసులో మాట)**

సత్తెనపల్లి : ప్రముఖ నటులు నిర్మాత దర్శకులు, పద్మాలయ స్టూడియో అధినేత సూపర్ స్టార్, నటశేఖర కృష్ణ జయంతి సందర్భంగా పట్టణంలోని కళాకారులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం స్థానిక కార్తీక్ రెసిడెన్సి లో జరిగిన ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి కళాకారులు హాజరయ్యారు. ముందుగా సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి సీనియర్ సూపర్ స్టార్ కృష్ణ అభిమాని ఎస్. కె సుభాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ మా అసోసియేషన్ ట్రెజరర్ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణ తెలుగు సినిమా హీరోగా ప్రజాదరణ సాధించి, సూపర్ స్టార్‌గా ప్రఖ్యాతి పొందాడని అన్నారు. సినీ కళాకారులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం లక్ష్మి చెన్నకేశవరావు మాట్లాడుతూ 1964కు ముందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన కృష్ణకు 196465లో హీరోగా నటించిన తొలి సినిమా తేనెమనసులు, మూడవ సినిమా గూఢచారి 116 పరిశ్రమలో నిలదొక్కుకునేందుకు ఉపకరించాయన్నారు.ఆపైన నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్‌లో 340 పైచిలుకు సినిమాల్లో ప్రధాన పాత్రలో సూపర్ స్టార్ కృష్ణ నటించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది పులహరి మధుసూదన రావు, ఏ టి యు సి నాయకులు కంబాల శ్రీనివాస్, ఆయుర్వేద వైద్యులు రాయపూడి శివ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.





# సహకార సూత్రంతో ప్రజల ఆర్థికాభివృద్ధికి బ్యాంకు కృషి

- **ఖాతాదారుల మన్ననలను పొందుతున్న ఏకైక సహకార బ్యాంక్ ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్**
- **సభ్యులే యజమానులుగా ప్రజలకు విశేష సేవలందిస్తుంది**

**మంగళగిరి జూన్ 1(మనసులో మాట )::**

ఖాతాదారుల మన్ననలను పొందుతూ సామాన్యుల బ్యాంకుగా 111 సంవత్సరాల నుండి సామాన్య పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ విశాఖపట్టణం కోపరేటివ్ బ్యాంక్ తన సేవలను కొనసాగిస్తూ లాభాల బాటలో పయనిస్తుందని బ్యాంక్ డైరెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా బ్యాంక్ డైరెక్టర్లు మక్కెన మల్లికార్జునరావు, చుక్కపల్లి రామారావు, జోనల్ మేనేజర్ ఈరయ్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ సభ్యుల మహాసభ ఆదివారం స్థానిక అంజుమన్ ఈద్గా కమ్యూనిటీ హాల్ నందు జరిగింది. ఈ మహాసభకు బ్యాంక్ డైరెక్టర్ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులను వేదిక పైకి మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్ ఆహ్వానించారు. ఈ మహాసభను ఉద్దేశించి మల్లికార్జునరావు మాట్లాడుతూ దేశ పురాభివృద్ధిలో సహకార బ్యాంకులో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. సహకార సూత్రంతో ప్రజల ఆర్థికాభివృద్ధికి బ్యాంకు కృషి చిన్న వ్యాపారులు, వృత్తికారులు, రైతులు, విద్యార్థులు మరియు సామాన్య ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల రుణ సౌకర్యాలను అందిస్తున్నామని బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల అభివృద్ధి కోసం సులభ నిబంధనలతో రుణాలు మంజూరు చేస్తూ ప్రజల స్వయం అభివృద్ధికి తోడ్పడుతున్నామని పేర్కొన్నారు."ఒక్కరి కోసం అందరూ - అందరి కోసం ప్రతి ఒక్కరూ" అనే సహకార సూత్రాన్ని ఆచరిస్తూ సభ్యుల సంక్షేమం, ఆర్థిక పురోగతే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు పథకాలు, రుణ సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సహకార రంగ బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. సభ్యుల విశ్వాసం, సహకారంతో సంస్థ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బ్యాంకు డైరెక్టర్ చుక్కపల్లి రామారావు మాట్లాడుతూ బ్యాంకు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందిస్తోందని ఆయన తెలిపారు. సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, విద్యలో ప్రతిభ కనబరిచిన సభ్యుల పిల్లలకు నగదు పురస్కారాలు అందజేస్తున్నామని చెప్పారు. అలాగే సభ్యులకు మెడికల్ క్లెయిమ్ సదుపాయం కల్పిస్తూ వారి ఆరోగ్య భద్రతకు తోడ్పడుతున్నామని వివరించారు. సహకార సూత్రాలతో సభ్యుల ఆర్థిక, సామాజిక అభివృద్ధే బ్యాంకు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.. ముందుగా స్వర్గస్తులైన కొంతమంది బ్యాంకు ఖాతాదారులకు డైరెక్టర్లు బ్యాంక్ సభ్యులు కుతాపం తెలియజేశారు...నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న చిన్నారులు షణ్ముఖ ప్రియా, కీర్తి, నాగశ్రీలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.. ఈ సమావేశంలో బ్యాంకు ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగ కుమారి, ఆల వెంకటస్వామి, బత్తూరి మోహనరావు, మారెళ్ళ సాంబశివరావు, పత్తిపాటి సుజాత, ఖాతాదారు పిల్లలమర్రి నాగేశ్వరరావు, నందం బ్రహ్మేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ కు ఘన నివాళులర్పించిన వినుకొండ అభిమానులు

- **పేద అభిమానులకు ఆర్థిక సహాయం అందించిన కృష్ణ, మహేష్ బాబు అభిమాన సంఘం...**

**వినుకొండ,మే 31,(మనసులో మాట)**



సూపర్ స్టార్, నటశేఖర కృష్ణ 82 వ జయంతి వేడుకలు ఆదివారం వినుకొండలో ఘనంగా జరిగాయి. కృష్ణ, మహేష్ బాబు అసోసియేషన్ అధ్యక్షులు, 5వ వార్డ్ కౌన్సిలర్ పివి సురేష్ బాబు నేతృత్వంలో స్థానిక సురేష్ మహల్ థియేటర్ నందు అభిమానులు సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ సురేష్ బాబు మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమంలో తనదైన శైలిలో నటుడిగా ఉన్నత శిఖరాలను అధిరోహించి, కోట్లాదిమంది అభిమానుల మనసులో చేరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. చారిత్మాతక పాత్రలను వెండితెరపై ఆవిష్కరించడంలో సూపర్ స్టార్ కృష్ణ అసాధారణ ప్రతిభ కనబరచారన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్రలో కృష్ణ చేసిన నటన నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిందన్నారు. ఆయన నటుడిగానే కాకుండా పలు రంగాల్లో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి కృష్ణా అని వారు కొనియాడారు. సినీ పరిశ్రమలో నూతన సాంకేతికతను పరిచయం చేయడంలో సూపర్ స్టార్ కృష్ణ ఎప్పుడూ ముందుండే వారిని గుర్తు చేశారు. ఆయన సాధించిన విజయాలు, ఆయన ప్రదర్శించిన సాహసాలు నేటికీ ఎంతోమంది నటులకు స్ఫూర్తిని స్తుందన్నారు. సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమాన సంఘం కృష్ణ ఫ్యాన్స్ కి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పేద అభిమానులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అభిమానులు తులం శీను, బాండ్, చికెన్ బాబు, ఆచారి, నాగరపు చిట్టిబాబు, మస్తాన్, రంగారెడ్డి, శివరామయ్య, రవి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# స్లమ్ ఏరియాలకు చుక్క నీరు లేదు.. అపార్ట్మెంట్లకు మాత్రం పుష్కలం

**చిలకలూరిపేటమే 31 మనసులో మాట**

పట్టణంలోని పలు కాలనీల్లో గత నెల రోజులుగా మంచినీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీలు, పర్యవేక్షించాల్సిన అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏ ఈ ) క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




**తూతూమంత్రంగా పైప్ లీకేజీల పనులు.. అధికారుల హడావుడి!**

పట్టణంలో ఎక్కడైనా పైప్ లీకేజ్ అయినప్పుడు అధికారులు వస్తూ, ఏదో పెద్ద హడావుడి చేస్తూ తూతూమంత్రంగా రిపేర్లు కానిచ్చేస్తున్నారు. ఆ లీకేజీ సరిగ్గా తగ్గిందో లేదో కూడా చూసుకోకుండానే, హడావుడిగా గుంత పూడ్చేసి వెళ్ళిపోతున్నారు. మరుసటి రోజే మళ్లీ అదే స్థానంలోనో, లేదా పక్కనో లీకేజీలు ఏర్పడుతున్నాయి. గత నెల రోజుల నుంచి చిలకలూరిపేట పట్టణంలో మంచినీటి విభాగం పనితీరు ఇలాగే సాగుతోందని ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

**నెహ్రూ నగర్, రజక కాలనీలను.. పట్టించుకోని యంత్రాంగం!**

ముఖ్యంగా నెహ్రూ నగర్, రజక కాలనీ వంటి ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. "మాకు మంచినీరు రావడం లేదు బాబోయ్" అంటూ గత కొన్ని వారాలుగా ప్రజలు మొత్తుకుంటున్నా, మున్సిపల్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నా, ఏళ్లు గడుస్తున్నా తమ తాగునీటి కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానిక మహిళలు కన్నీరు మున్నీరవుతున్నారు.

**కాలనీలు పుట్టిన నాటి నుండి కష్టాలే: స్లమ్ ఏరియాలపై వివక్ష!**

పట్టణంలోని నెహ్రూ నగర్, జాలయ్య కాలనీ, రజక కాలనీ, రూత్ డక్మెంట్ కాలనీ వంటి స్లమ్ ఏరియాలు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నీటి ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయి. నిరుపేదలు నివసించే ఈ ప్రాంతాల్లో కాలనీలు పుట్టి ఇన్నేళ్లవుతున్నా మంచినీటి కష్టాలు నిత్యకృత్యమయ్యాయి. కనీసం తాగడానికి, వండుకోవడానికి కూడా నీరు దొరక్క నిరుపేదలు అల్లాడిపోతున్నారు.

**అపార్ట్మెంట్లకు పుష్కలం.. పేదల కాలనీలకు శూన్యం!**

పేదలు ఉండే కాలనీల పరిస్థితి ఇలా ఉంటే.. దీనికి పూర్తిగా భిన్నంగా అపార్ట్మెంట్లు ఉన్న ప్రాంతాల్లో మాత్రం నీటికి కొదవే లేకుండా ఉంది. నిరుపేద కాలనీలకు కేవలం కొద్దిపాటి దూరంలోనే కొత్తగా అపార్ట్మెంట్లు నిర్మిస్తే, వారికి మాత్రం యథేచ్ఛగా పైప్‌లైన్ ద్వారా పుష్కలంగా మంచినీరు అందుతోంది.

**ప్రజల ప్రశ్న**

ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తున్న మాకు నీళ్లివ్వడానికి పైప్‌లైన్లు లేవా? నిన్న గాక మొన్న వచ్చిన అపార్ట్మెంట్లకు మాత్రం నిరంతరాయంగా నీరు ఎలా సరఫరా అవుతోంది? ఇది అధికారుల పక్షపాతమా? లేక లోపాయికారీ ఒప్పందమా?

**అధికారుల సమన్వయ లోపమా? ఔట్ సోర్సింగ్ ఉద్యోగి తప్పిదమా?**

ఒకటి రెండు రోజులు నీరు రాకపోతే సాంకేతిక సమస్య అనుకోవచ్చు, కానీ గత 30 రోజుల నుంచి నిరంతరాయంగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటం వెనుక పెద్ద నిర్లక్ష్యమే కనిపిస్తోంది. ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం ఉందా? లేక నీరు వదిలే మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఏమైనా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పై అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా మారడం వల్లే కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా నీటి సరఫరాను నిలిపివేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

**తక్షణమే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఆఫీస్ ముట్టడి!**

చిలకలూరిపేట పట్టణంలోని ఈ స్లమ్ ఏరియా కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో, పట్టణ ప్రజలంతా రోడ్లపైకి వచ్చి, ఖాళీ బిందెలతో నిరసన చేస్తాం.

---



## పసుమర్రు సమీపంలో రోడ్డు ప్రమాదం

- **ఐదుగురు యువకులకు తీవ్ర గాయాలు**

**చిలకలూరిపేట రూరల్ మే 31 మనసులో మాట**

చిలకలూరిపేట:మండల పరిధిలోని పసుమర్రు సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ ఎర్టికా కారు అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాల కాలువలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులందరినీ చికిత్స నిమిత్తం గుంటూరు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో బాల్టి ప్రదీప్ అనే యువకుడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.బాధితులంతా తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం త్రిపురారం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. వీరంతా బాపట్ల జిల్లా చీరాల బీచ్‌కు వెళ్లి, తిరిగి తమ సొంతూరుకుప్రయాణమవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

---

## గ్రామాలలో వైసీపీ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావుకు ఘన సత్కారం

**రేపల్లె మే 31 మనసులోమాట**

రేపల్లె నియోజకవర్గం లో ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు ఘనంగా సత్కరిస్తున్నారు ఆదివారం మండలంలోని పి రాట్ లంక గ్రామంలో ప్రజలు మోపిదేవి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు అనంతరం క్రైస్తవ దేవాలయంలో మోపిదేవి శ్రీనివాసరావు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు అనంతరం చెన్నుపల్లివారి పాలెంలో నూతనంగా నిర్మిస్తున్న వంగవీటి మోహనరంగా ఫంక్షన్ హాల్ను ఆయన పరిశీలన చేశారు ఈ ఫంక్షన్ హాల్ కు మోపిదేవి శ్రీనివాసరావు కొంత ఆర్థిక సాయం అందించడం జరిగింది . మూడు స్టేర్ల ఫంక్షన్ హాల్లులు త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లను పరిశీలన చేశారు ఆ ప్రాంతంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు మోపిదేవి శ్రీనివాసరావును దుస్సాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు అనంతరం రేపల్లె నియోజకవర్గం మాజీ సమన్వయకర్త ఈ ఊరి గణేష్ జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డాక్టర్ గణేష్ శక్తివంతం లేకుండా కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్సిపి విజయం సాధించడం ఖాయమన్నారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన తెలియజేశారు తాను వైఎస్ఆర్సిపి లో చేరడంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించటం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే వ్యతిరేకతగా ఉన్నారని కూటమి ప్రభుత్వం వైయస్సార్సీపి నాయకులు పైన చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడే వైఎస్ఆర్సిపి నాయకులు లేరని తే ట తెలమైందన్నారు ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అవ్వడం ఖాయమని కూటమి ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు

---

# జాతీయ అథ్లెటిక్స్‌లో పల్నాడు కెరటం 'నాగ రవీంద్ర'కు స్వర్ణ పతకం!

- **ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యమంటున్న దళిత ఆణిముత్యం.**

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**




పంజాబ్ రాష్ట్ర స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ & కాశ్మీర్‌లో మే 26 నుండి 28 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన '6వ యూత్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ నేషనల్ ఛాంపియన్‌షిప్' లో పల్నాడు జిల్లాకు చెందిన అథ్లెట్ జొన్నలగడ్డ నాగ రవీంద్ర అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఎంతోమంది అథ్లెట్లు పాల్గొన్న ఈ పోటీల్లో 200 మీటర్ల రన్నింగ్ విభాగంలో నాగ రవీంద్ర ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని ముద్దాడాడు. నాగ రవీంద్ర ప్రతిభ చాటడం ఇది మొదటిసారేం కాదు. గత ఏడాది (2025) జూలైలో నేపాల్ వేదికగా జరిగిన ఐదు దేశాల అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి, 200 మీటర్ల రన్నింగ్‌లోనే గోల్డ్ మెడల్ సాధించి దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. దీనితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ అనేక బంగారు పతకాలను సాధించి తన ట్రాక్ రికార్డును ఘనంగా చాటుకున్నాడు.పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన నాగ రవీంద్ర, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, తన పట్టుదలతో ఈ స్థాయికి ఎదిగాడు. ఈ సందర్భంగా విజేత నాగ రవీంద్ర మాట్లాడుతూ "ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి పోటీలో నన్ను మానసికంగా, నైతికంగా ప్రోత్సహిస్తున్న నా స్నేహితులకు, బంధువులకు మరియు మా గ్రామస్థులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే 2028 ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున 200 మీటర్ల విభాగంలో పాల్గొని దేశానికి బంగారు పతకం తీసుకురావడమే నా ఏకైక లక్ష్యం. ప్రభుత్వం లేదా దాతలు ఎవరైనా నన్ను ఆర్థికంగా ప్రోత్సహించి, చేరదీస్తే దేశం గర్వించేలా ఒలింపిక్ పతకం సాధించి తీరుతాను" అని ధీమా వ్యక్తం చేశాడు.అత్యంత ప్రతిభావంతుడైన నాగ రవీంద్ర జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గురవాయపాలెం గ్రామస్థులు, పల్నాడు జిల్లా క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో అతను మరిన్ని ఎత్తులకు ఎదగాలని, ప్రభుత్వ పెద్దలు ఈ గ్రామీణ ప్రాంత క్రీడాకారుడిని ఆదుకోవాలని కోరుతున్నారు

మనసులోమాట



# విద్యుత్ షాక్ కు గేదె మృతి

**కొల్లూరు మే 31(మనసులో మాట):**

విద్యుత్ షాక్ తగిలి చూడి గేదె మృతి చెందిన సంఘటన కొల్లూరు జగనన్న కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... కొల్లూరు కు చెందిన కారుమూరు సలోమీని 2 గేదెలను శనివారం పొలానికి తోలుకు వెళ్లారన్నారు. ఒక్క గేద ఇంటికి వెళ్లిందని 2 వ గేదె ఇంటికి వెళ్ళక పోవటంతో పొలాల్లో, జగనన్న కాలనీలో వెతకగా కనిపించలేదన్నారు. మరుసటి రోజు ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి గేదె కోసం వెతుకుతుండగా జగనన్న కాలనీలో కరెంటు తీగలకు చుట్టుకుని చనిపోయి ఉందన్నారు. గేదె ఖరీదు సుమారు రూ.70 వేలు ఉంటుందన్నారు. మృతి చెందిన సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారన్నారు.

# నరసరావుపేటలో క్రీడా చిన్నారులకు పోషకాహారం పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**

నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్రీడా కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు న్యూట్రిషన్ ఫుడ్స్ అందజేశారు. లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి స్టేడియంకు చేరుకున్న ఎమ్మెల్యే చిన్నారులతో ముచ్చటించి, క్రీడల ప్రాధాన్యతను వివరించారు. క్రీడాకారులకు శారీరక దృఢత్వంతో పాటు సమతుల పోషకాహారం అవసరమని అన్నారు. అందుకే న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో నరసరావుపేట పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.




# నేడు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం

**సత్తెనపల్లి మే 31 (మనసులో మాట)**



తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించే పవిత్ర దినం జూన్ ఒకటి.

ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. 2012లో యూఎన్ జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా ఈ దినోత్సవం అధికారికంగా గుర్తించబడింది. పిల్లల అభివృద్ధిలో, కుటుంబ శ్రేయస్సులో తల్లిదండ్రులు పోషించే ప్రధాన పాత్రను గుర్తించే దిశగా ఈ రోజును నిర్ణయించారు.

ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించడం, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చేసిన అంకితభావం, అపారమైన త్యాగాలను గుర్తుంచుకోవటం, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం బిడ్డలు నగరాలు, విదేశాలు వెళ్లిపోతుంటే, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఒంటరిగా కఠిన పరీక్షలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పిల్లల గుర్తించేలా చేయటం, తల్లిదండ్రుల మానసిక ఆరోగ్యం పోవటానికి ప్రధాన కారణం పిల్లలతో ఉండామని ఆశపడే తల్లిదండ్రుల కోరిక నెరవేరక, అనేకరు మానసిక వ్యాధులకు గురవుతున్నారు. వారి మానసిక ప్రశాంతత కోసం అవకాశం ఉన్నంత వరకు తల్లిదండ్రులతో పిల్లలు కలిసి జీవించటం. పిల్లల అభివృద్ధిలో కుటుంబ శ్రేయస్సులో తల్లిదండ్రులు పోషించే ప్రధాన పాత్రను గుర్తించే దిశగా ఈ రోజు జరుపుకుంటారు. తల్లిదండ్రులు బాధ్యత సమాజ శ్రేయస్సుకు కూడా సహాయపడుతుంది.

ఏడాదిలో ఒక్కరోజైనా తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడం

యాంత్రిక జీవనంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా చూడడం

తల్లిదండ్రుల పట్ల బాధ్యతయుతంగా ఉండేలా ప్రేరేపించడం

వృద్ధాశ్రమాలకు తరలించి చేతులు దులుపుకోకుండా, వారికి నేరుగా సేవలు చేయాలనే బాధ్యతను కలిగించడం

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు పోషించే కీలక పాత్రను గుర్తించడం, పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దడమే తల్లిదండ్రుల లక్ష్యం, మంచి ఆలోచనలు, విజ్ఞానం, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులుగా పిల్లలు తయారవ్వాలని వాళ్లు కోరుకుంటారు. అలాంటి తల్లిదండ్రుల వల్లే సమాజంలో ఉన్నత వ్యక్తిత్వం గల పౌరులు ఉద్భవిస్తారు. ఈ విధంగా తల్లిదండ్రుల కృషి మొత్తం సమాజ శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. దేవుడు అన్నిచోట్లా ఉండలేడు, అందుకే ఆయన అమ్మని, నాన్నని సృష్టించాడంటారు.

కనీసం ఈ ఒక్క రోజైనా మన తల్లిదండ్రులతో గడిపి, వారి ప్రేమకు, త్యాగానికి కృతజ్ఞత తెలపడం మన కర్తవ్యం. యాంత్రిక జీవనంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా, వారిని ప్రేమతో, గౌరవంతో చూసుకునేలా ఈ దినోత్సవం మనల్ని ప్రేరేపిస్తుంది.

నేడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఈ దినోత్సవం ద్వారా అందరూ తమ తల్లిదండ్రులను ప్రేమానురాగాలతో చూసుకునేలా చేయడమే లక్ష్యం. తల్లిదండ్రుల అంకితభావం మనందరికీ ప్రేరణా. వారి త్యాగాలను మరువకుండా, వారికి తగిన గౌరవం, సేవ అందించడమే ఈ దినోత్సవం యొక్క సారాంశం. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకుని తల్లిదండ్రుల ఆవశ్యకతను, పిల్లల బాధ్యతను అందరూ గుర్తించేలా చేయటం.

# ప్రజా ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉన్నాం

**గుంటూరు మే 31 (మనసులో మాట )**

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా జూన్ నెలను "యాంటీ మలేరియా మాసం - జూన్ 2026" గా నిర్వహిస్తున్నట్లు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన "మలేరియా నిర్మూలన వైపు - ఇప్పుడు మనం చేయగలం, తప్పక చేయాలి" (Towards End Malaria: Now We Can, We Must) అనే థీమ్‌కు అనుగుణంగా, నగరంలో మలేరియా రహిత లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దోమల ఉత్పత్తి స్థలాలను గుర్తించి నిర్మూలించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మలేరియాను పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. యాంటీ మలేరియా మాసం సందర్భంగా జూన్ నెలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని వార్డులలో ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర కేసులను గుర్తిస్తామని, దోమల లార్వా నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపడతామని తెలిపారు. దోమల తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో క్రమపద్ధతిలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిల్వ నీటి కుంటలు మరియు బావుల్లో దోమల లార్వాలను నివారించేందుకు గంబూసియా చేపలను విడుదల చేస్తామని వెల్లడించారు. అలాగే ఇళ్ల పరిసరాల్లోని నీటి నిల్వలు, ఖాళీ డబ్బాలు, పాత టైర్లు, కూలర్లు తదితర దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. ప్రతి శుక్రవారం నగర వ్యాప్తంగా "డ్రై డే" పాటించడం ద్వారా నిల్వ నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంఘాలు మరియు కాలనీలలో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాలలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికైనా జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవ







# చీరాల రామనగర్ లో కార్డన్ అండ్ సెర్చ్

- పాల్గొన్న చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్

**చీరాల మే 31( మనసులో మాట)**

నాటు సారా, గంజాయి వంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడితే తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎం.డి. మోయిన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ నేతృత్వంలో II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్‌లో చీరాల సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది ఆదివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ కార్డన్ అండ్ సెర్చ్‌లో II టౌన్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఇంకొల్లు సీఐ రామనాయక్, చీరాల I టౌన్, II టౌన్, కారంచేడు, చిన్నగంజాం ఎస్ఐలు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం, 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు II టౌన్ పరిధిలో ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్కడ నివసిస్తున్న వ్యక్తుల వివరాలను ఆరా తీసి, వారి గుర్తింపు కార్డులను పరిశీలించినట్లు తెలిపారు. అలాగే వాహనాలు, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను కూడా తనిఖీ చేసినట్లు చెప్పారు. తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 2 కార్లను, అలాగే నాటు సారా తయారీకి ఉపయోగించే పాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, నాటు సారా తయారీ, నిల్వ, రవాణా, క్రయవిక్రయాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా నివసిస్తున్న వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నంబర్ 112కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# పొగాకు ఉత్పత్తులు.. హానికరం.. క్యాన్సర్ రావచ్చు..

**బాపట్ల మే 31 (మనసులోమాట)**

పొగాకు ఉత్పత్తుల వాడకం వలన హానికరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్ క్రాస్ సభ్యులు మందపాటి పరమానంద కుమార్ మాట్లాడుతూ ఉత్పత్తులకు ప్రజల దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించగలిగితే 100% తగ్గించవచ్చని ఆయన అన్నారు. పొరపాటున క్యాన్సర్ బారిన పడినవారు గుంటూరు దగ్గరలో తక్కెళ్ళపాడు లో ఉన్న కిమ్స్ చక్ర హాస్పిటల్ లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పరమానంద కుమార్ తో పాటు, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోంది

- యువశక్తితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం
- రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠి నాగరాజు మనసులోమాట ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూ

**(మనసులోమాట అమరావతి బ్యూరో)**

దేశ రాజకీయ చరిత్రలో బీసీలు, రైతులు, కార్మికులు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు, యువత, మహిళలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. కానీ గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధి పేరుతో ఎన్నో హామీలు ఇచ్చి, ఆచరణలో మాత్రం వారిని తీవ్రంగా నిరాశపరిచిందని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠినాగరాజు వ్యాఖ్యానించారు. ఆదివారం మనసులోమాట ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

2014లో అధికారంలోకి వచ్చినప్పుడు "సబ్కా సాథ్ - సబ్కా వికాస్" అంటూ అందరికీ సమాన న్యాయం చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ గారు, బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ 12 సంవత్సరాల కాలంలో బీసీలకు లభించిన ప్రయోజనాల కంటే ప్రచారం ఎక్కువగా కనిపించిందని నాగరాజు విమర్శించారు.

దేశంలో బీసీల అసలు జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని అనేక రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, మేధావులు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. బీసీల జనాభా, వారి సామాజికఆర్థిక పరిస్థితులపై పూర్తి సమాచారం లేకుండా వారి అభివృద్ధికి సరైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ చైర్మన్ శౌంఠి నాగరాజు నిలదీశారు. ఇంకోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించే ప్రధాన మార్గం. కానీ ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా రిజర్వేషన్ల అవకాశాలు కూడా క్రమంగా తగ్గిపోతున్నాయనే ఆందోళన ప్రజల్లో పెరుగుతోందన్నారు. దేశ యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుకున్న యువతకు స్థిరమైన ఉపాధి లేకపోవడం, పోటీ పరీక్షల నిర్వహణలో వివాదాలు, నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. రైతుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. ఎరువులు, విత్తనాలు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరిగిపోయాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, నాయీబ్రాహ్మణ, మత్స్యకారులు, గౌడలు, యాదవులు, రజకులు, విశ్వబ్రాహ్మణులు వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్రంగా పోరాడుతున్నారని శౌంఠి నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా మతాన్ని, భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రజల మధ్య ఐక్యతను పెంచాల్సిన ప్రభుత్వాలు విభజన రాజకీయాలకు దూరంగా ఉండాలని మేము కోరుతున్నాం. దేశ ప్రజలు ఇప్పుడు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారు. ప్రచారానికి, వాస్తవ అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గుర్తిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల జీవన వ్యయం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయని విమర్శించారు.



# హెల్మెట్ ధరించండి, ప్రాణాలు కాపాడుకోండి

**సత్తెనపల్లి మే 31 (మనసులో మాట)**

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవలని సత్తెనపల్లి రూరల్ సీఐ హైమారావు అన్నారు. ఆదివారం నందిగామ అడ్డరోడ్డు వద్ద జరిగిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. తలకు ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్లు ధరించాలన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. రాత్రిపూట వాహనాలు నడిపేటప్పుడు బీమ్ లైట్ మాత్రమే ఉపయోగించాలన్నారు. ఎల్ఈడి లైట్లు వాడటం వల్ల ఎదురు వాహనంలో ఉన్నవారికి కళ్ళు సరిగా కనిపించని ఎల్ఈడి లైట్ల వాడకం మంచిది కాదన్నారు. మితిమీరిన వేగం లో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లైతే ప్రమాదాలు చాలా మేరకు అరికట్టవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అమినుద్దీన్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట







# కంపు కొడుతున్న నరసరావుపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మగ్గిపోతున్న పేషెంట్లు!

- **ప్రభుత్వాసుపత్రికి వస్తే జబ్బులు పోవు- మీరు కొత్త జబ్బులు కొన్ని తెచ్చుకున్నట్టే**
- **పారిశుద్ధ్యం ఊసే పట్టని అధికార యంత్రాంగం!**
- **తీవ్ర పారిశుద్ధ్య లోపంతో కంపు కొడుతున్న 23వ వార్డు**

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**

గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఈరోజు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక 23వ వార్డు మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పర్యటించి అక్కడి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొన్న గాలివానకు 23వ వార్డులో విరిగిపడిన చెట్టు కొమ్మలు రోడ్లమీదనే దర్శనమిస్తున్నాయని, అధికార యంత్రాంగం నాలుగు రోజుల నుంచి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించకుండా ఏం చేస్తున్నారని, వార్డులోని డ్రైనేజీలు ఎక్కడ చూసినా పూడిపోయి ఉన్నాయని, ఆరు నెలలు అయినా డ్రైనేజీలు తీయడం లేదని ఇక్కడి ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, మున్సిపల్ యంత్రాంగం మొత్తం నిద్రావస్థలో జోగుతుందని తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు స్థానిక లింగంగుంటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో

నరసరావుపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఎక్కడ కూడా చుక్క నీరు రావడంలేదని పేషెంట్లు బాత్రూం కి వెళ్లడానికి పళ్ళాలు కడుక్కోవడానికి కూడా నీరు లేదని పేషంట్ల తరఫున వచ్చిన వారి బంధువులకు తాగడానికి కూడా చుక్క నీరు లేదని, చాలా దయనీయంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు నెలకొని ఉన్నాయని, ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న పేషెంట్లు ఒక చేత్తో డ్రైన్ పట్టుకొని మరొక చేత్తో చెంబు పట్టుకుని

బయటికి బాత్రూంకి వెళ్లాల్సిన దయనీయమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ ఆసుపత్రికి రోగులు జబ్బులు పోవడానికి వచ్చినట్టుగా లేదని కొత్తగా జబ్బులు తెచ్చుకోవడానికి ఈ ఆసుపత్రికి వస్తున్నట్టు ఉందని విమర్శించారు.ఈ ఆస్పత్రి పై ఫ్లోర్లో ఒకే ఒక బాత్రూం ఉన్నదని ఈ బాత్ రూమ్ ని పురుషులు మరియు స్త్రీలు ఇద్దరు వాడుకోవాలని ,ఇది ఎంతవరకు సమంజసం అని, టాయిలెట్లు క క్లీన్ చేయకపోవడంతో టాయిలెట్ లోని లెట్రిన్ బయటికి వచ్చి ఆస్పత్రి మొత్తం కంపు కొడుతూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, ఆసుపత్రి అభివృద్ధికి లక్షల రూపాయల నిధులు ఉన్న కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అధికార యంత్రాంగం, స్థానిక శాసన సభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శానిటేషన్ సిబ్బంది, ప్లంబర్లు ఎలక్ట్రిషన్లు ,వాటర్ వర్కర్స్ అందరూ సిబ్బంది ఉన్న వీరందరూ ఏం చేస్తున్నారని తీవ్రంగా ప్రశ్నించారు. ఇక్కడి శాసనసభ్యుడు 10 ఏసీలు ఇచ్చి ఆసుపత్రికి అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోతుందా?అని తీవ్రంగా విమర్శించారు. ఆస్పత్రిలో నీళ్లు లేకపోతే వాటర్ ట్యాంక్ ద్వారా మీరు సప్లై చేయొచ్చని కనీసం మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు? ఈ హాస్పిటల్ లో ట్యాంక్ లో ఫంగస్ పేరుకొనిపోయి ఉందని, ఇక్కడ చికిత్సకు వచ్చిన రోగులకు మందులు కూడా సరిగ్గా ఇవ్వలేని పరిస్థితి ఉందని, ఆసుపత్రి బయట నుంచి మందులు పేషెంట్లు కొనుక్కొని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని, సూపరిండెంట్ గారిని అడిగితే నేను ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నానని నన్ను రిలీవ్ చేయమని బతిమాలుకుంటున్నానని ఇక్కడికి ఎవరూ రాని పరిస్థితి నెలకొని ఉన్నందున ఆయనను రిలీవ్ చేయని పరిస్థితి ఉందని,

ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే అరవింద బాబు మీద మాకు నమ్మకం లేదని కలెక్టర్ తక్షణమే ప్రభుత్వాసుపత్రిని విజిట్ చేసి ఇక్కడ సౌకర్యాలను మెరుగు పరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు

- **వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన అభిమానులు**

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**



స్థానిక చిలకలూరిపేట రోడ్డులోని 'అమ్మనాన్నల ప్రేమాలయం' వృద్ధాశ్రమంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పల్నాడు జిల్లా & టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మా ప్రియతమ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ భౌతికంగా మనకు దూరమై సుమారు నాలుగేళ్లు కావస్తున్నా ఆయనపై ఉన్న అభిమానం మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.ఆయన జ్ఞాపకార్థం నరసరావుపేట పట్టణంలో త్వరలోనే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించాం.మన పట్టణంలో ఆర్థికంగా స్థిరపడిన కృష్ణ సీనియర్ అభిమానులు చాలా మంది ఉన్నారు. వారందరి సహకారంతో త్వరలోనే విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి. కొండలరావు, పద్మాలయ వేణు, లింగంగుంట్ల రాములు, షేక్ నబీబాజీ, ఎన్. గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ, మన్నేపల్లి శ్రీనివాసరావు, ఎన్. జయకృష్ణ, షేక్ మీరావలి, డప్పు చంద్రశేఖర్, కుక్కల పౌలు, సాగర్, కె. రమేష్, ప్రిన్స్ బాషా, బాలస్వామి మరియు ఆశ్రమ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యలను సద్వినియోగం చేసుకోవాలి

- **-డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోటి రత్నం.**
- **డీబీఆర్సీ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం..**




**రాజుపాలెం,మే 31**

(మనసులో మాట): రాజుపాలెం మండలంలోని నెమలిపురి గ్రామ ఎస్సీ కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డిబీఆర్సీ) ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోటి రత్నం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కోటి రత్నం మాట్లాడుతూ..విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతీ బాల,బాలిక తప్పనిసరిగా విద్యను అభ్యశించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు.విద్య ద్వారా మాత్రమే సామాజిక,ఆర్థిక అభివృద్ధి సాధ్యమౌతుందని,విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుండి హాజరైన గోపి మాట్లాడుతూ...ప్రభుత్వం అమలుచేస్తున్న విద్యా పథకాలను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో పాఠశాల వయస్సు కలిగిన ప్రతీ చిన్నారి బడిలో చేరేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య అత్యంత ముఖ్యమని,చదువుతోనే మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు , విద్యార్థులు , కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డీబీఆర్సీ ప్రతినిధులను పలువురు అభినందించారు.

# పలు కేసులలో నిందితుడైన జగన్

- కూటమి చేస్తున్న అభివృద్ధిని చూడలేక
- లోకేష్ ఎదుగుదలను చూడలేక అసత్య ఆరోపణలు చేస్తున్నాడు...
- పల్లం సరోజినీ జీవన్

**బాపట్ల మే31 (మనసులోమాట)**



ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేని అసమర్థ వ్యక్తి ఎవరన్నా ఉన్నారో అంటే అది జగనే 33% రిజర్వేషన్ విధానంతో లోకేష్ ప్రకటించగానే జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి మహిళలకు 33% రిజర్వేషన్ నేను అమలు చేస్తానని చెప్పగలవా జగన్ పార్టీ పదవుల్లో, ఇతర నామ మేటెడ్ పదవులు పంపకాలలో 33 శాతం అమలు చేస్తాను అని లోకేష్ మహిళా పక్షపాతి అయ్యాడు.. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీ ప్రకారం, మంత్రి నారా లోకేష్ నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నిర్వహించిన ఘనత దక్కుతుంది. కేసులతో డీఎస్సీ నిర్వహణ జరగ కుండా ఎన్ని కుట్రలు పొందారో ప్రతి ఒక్క డీఎస్సీ అభ్యర్థికి తెలుసు. వాటిని పటాపంచలు చేస్తూ 16,347 పోస్టులను కేవలం 150 రోజుల్లో పూర్తి చేసిన ఘనత మంత్రి లోకేష్ కే దక్కుతుంది. అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పటం, స్కూల్ రీ ఓపెనింగ్ టైం లోనే తల్లికి వందనం అమలు చేయటం వంటి సన్మానక చర్యలు,ఇవన్నీ జగనకు మింగుడు పడటం లేదు. వైసీపీ నేతలు డీఎస్సీ పై తప్పుడు ప్రచారాలు చేసే బదులు,నిజంగా మీ దగ్గర ఆధారాలు ఉంటే కోర్టు ను ఆశ్రయించి నిజాలు వెలికి తీయండి. అసత్య ఆరోపణలతో ఒక మంచి పని చేసేటప్పుడు దాని మీద నిందలు వేయడం సరైన పద్ధతి కాదు. అసత్య ఆరోపణలు చేసే ముందు నిజంగా ప్రజా సమస్యలపై వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ కొచ్చి ప్రజల సమస్యలను, ఏ సమస్య పైన అయినా మీ గొంతుక వినిపించండి. గత మీ తప్పులను ఎక్కడ తిరిగి నిలదీస్తారనే భయంతో అసెంబ్లీకి రాని ఘనత వైసిపి నాయకులకే చెందుతుంది. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రయత్నం చేసి కొన్ని కారణాలు వల్ల బిల్లు వీగిన, వాటితో సంబంధం లేకుండా పార్టీ పదవుల్లో, ప్రతి ఒక్క దాంట్లో 33% అమలు చేస్తానని నిర్ణయంతో లోకేష్ మహిళా పక్షపాతి అని ముద్ర పడుతుందని, పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు ఎంత ముఖ్యమో తెలుసు కావున మెగాడీఎస్సీ నిర్వహించి విద్యార్థి,నిరుద్యోగ పక్షపాతి అయ్యాడని, ఈ విధానంతో లోకేష్ దూకుడు చూసి జగన్లో భయం పుట్టిందని, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు.



## క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**భట్టిప్రోలు మే 31 మనసులో మాట**

వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు ప్రెసిడెంట్ పెనుగొండ నాగరాజు కుమారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ దండి పార్వతి అమ్మవారి గుడిలో మొక్కలు నాటడం మరియు పవన్ ఎంటర్ప్రైజెస్ షాపు వద్ద(యూనియన్ బ్యాంక్ ఎదురు) మజ్జిగ పంపిణీ చేయడం బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన వాసవి క్లబ్ అధ్యక్షులు మరియు ఆఫీసర్లు జోన్ మరియు ఆర్సీలు ఇతర వాసవి క్లబ్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎస్.పద్మావతి ట్రెజరర్ ఎస్.మాధురి దేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు సమీపంలో మురుగునీరు ప్రవాహం

- పురపాలక నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**బాపట్ల మే31 (మనసులోమాట)**



బాపట్ల జిల్లా సెషన్స్ కోర్టు సమీపంలోని రహదారిపై మురుగునీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కోర్టులకు ప్రస్తుతం సెలవులు ఉండటంతో న్యాయమూర్తులు ఉండరనే సాకుతో పురపాలక సిబ్బంది సమస్యను పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.కోర్టులకు సెలవులు ఉన్నప్పటికీ కొన్ని విభాగాల కార్యకలాపాలు కొనసాగుతాయని, న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలు ఈ ప్రాంతానికి రాకపోకలు సాగిస్తూనే ఉంటారని వారు పేర్కొన్నారు. రోడ్డుపై మురుగునీరు ప్రవహించడం వల్ల దుర్వాసన వ్యాపించడమే కాకుండా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పురపాలక అధికారులు తక్షణమే గుర్తించి, మురుగునీటి ప్రవాహానికి కారణాలను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే ఇలాంటి సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# వాసవి కుటుంబ సురక్ష పథకం కింద రూ.5 లక్షల చెక్కు అందజేత

**వేటపాలెం మే 31 మనసులో మాట**



వేటపాలెం మండలంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవి కుటుంబ సురక్ష పథకం సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో అమలులో ఉంది. ఈ పథకంలో చేరిన సభ్యుడు అనుకోని పరిస్థితుల్లో మరణించిన పక్షంలో, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వనిత వైష్ణవి వేటపాలెం సభ్యురాలు గట్టా సుబ్బరావమ్మ గారి నామినీ గట్టా శ్రీనివాసరావు గారికి రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) విలువైన చెక్కును అందజేశారు. ఈ చెక్కును వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చుండూరు గాయత్రి, బాపట్ల జిల్లా అధ్యక్షుడు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దొగుపర్తి బాలకృష్ణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చుండూరు సురేష్, రీజన్ చైర్మన్ పొట్టి శైలజ, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ కోడూరి రామలింగేశ్వర రావు, వేటపాలెం క్లబ్ అధ్యక్షులు లక్ష్మీ తులసి, నాగాంజనేయులు, శ్రీరామ్ గోవర్ధన్ తదితరులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని, పథకం ద్వారా కుటుంబాలకు అందుతున్న భరోసాను అభినందించారు.

## కూటమిని కూకటివేళ్ళతో పెకిలిస్తాం

- ఎన్ని కేసులు పెట్టినా ఐ డోంట్ కేర్
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు మే 31 (మనసులో మాట)**

కూటమి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించే వరకు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటామని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. దగా DSCపేరుతో తాము చేసిన నిరసనలో గంజాయి బ్యాచ్ లేదని, తన ఇంటి పై దాడి చేసింది గంజాయి బ్యాచ్ అని అన్నారు. DSCలో అవకతవకలు జరగకపోతే...మంత్రి లోకేశ్ ప్రెస్మీట్ పెట్టి ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. స్పోర్ట్స్ రాకపోయినా స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు అమ్ముకున్నారని అన్నారు. తాము చేసిన నిరసన పై లోకేశ్ స్పందించకుండా... ఓ IASఅధికారిని అడ్డు పెట్టుకొని అబద్ధాలు చెప్పించారని అన్నారు. గుంటూరు వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కల్తీ లడ్డూ అంశంలో సిట్ వేసిన ప్రభుత్వం DSCలో అవకతవకల పై ఎందుకు సిట్ వేయలేకపోయిందని నిలదీశారు. కేసులు ఎన్ని పెట్టినా...అంబటి రాంబాబు భయపడేది లేదని, ఎన్ని కేసులు పెడితే అంత ఊపందుకుంటానని స్పష్టం చేశారు.



మనసులో మాట
KANCHARLA

## ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కనకపూడి వెంకటరత్నం మాదిగ

**నందిగామ , మే 30 మనసులో మాట**



ముషీరాబాద్ ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించిన ఎంఆర్పీఎస్ జాతీయ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కనకపూడి వెంకటరత్నం మాదిగని ప్రకటించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపకులు మాన్య శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కనకపూడి వెంకటరత్నం మాదిగకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరపున, అలాగే ఎన్టీఆర్ జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మాదిగ జాతి హక్కుల సాధన, సామాజిక న్యాయం, రిజర్వేషన్ల పరిరక్షణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాము.వారి నాయకత్వంలో ఎంఆర్పీఎస్ మరింత బలోపేతం కావడంతో పాటు మాదిగ సమాజ అభివృద్ధికి విశేష కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. ఈ సందర్భంగా కనకపూడి వెంకటరత్నం మాదిగ కి మరోసారి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలు, విజయాలు చేకూరాలని కోరుకుంటున్నాము.

## పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గుడి వద్ద బస్సులు కరువు

**నందిగామ , 31 మే మనసులో మాట**

ఎన్టీఆర్ జిల్లా లో పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు ఆర్టీసీ బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దర్శనం అనంతరం తిరిగి ప్రయాణం వెళ్లేందుకు ఆలయం వద్ద గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూశారు. కానీ సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు ఎండలో నానా అవస్థలు పడ్డారు.సెలవు రోజుల్లో అయినా అదనపు బస్సులు వేయాలి కదా" అని ఆర్టీసీ అధికారులపై మండిపడ్డారు.

## నేడు మెగా డీఎస్సీ పేరుతో మెగా దగాపై సమరభేరి

**సత్తెనపల్లి మే 31 (మనసులో మాట)**

సత్తెనపల్లి: కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేసిన అన్యాయం, వంచనకు నిరసనగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, పల్నాడు జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున హాజరవ్వాలని డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా నరసరావుపేట వైసిపి పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామన్నారు.కావునా నిరుద్యోగ యువత, డీఎస్సీ అభ్యర్థులు మన హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

# వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి

- **గోపిరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు**
- **నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట మే 31 (మనసులో మాట)::**



గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య సేవలను మెరుగుపరచడానికి చేస్తున్న ప్రయత్నాలను చూసి ఓర్వలేక వైసీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మతి భ్రమించి ప్రభుత్వ ఆసుపత్రులపై రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది గొడ్డలి పార్టీ సృష్టమైన రాజకీయ కుట్ర అని అన్నారు. గత వైసిపి పాలనలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,480 కోట్లు కేటాయించినా కేవలం 18% అనగా రూ. 1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. దానివల్ల 11 మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణాలు నిలిచిపోయాయని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ మెడికల్ కాలేజీ నిర్మాణానికి వెంటనే 900 కోట్లు విడుదల చేసి వేగంగా పనులు చేపట్టింది. పిపిపి మోడల్ లో మెడికల్ కాలేజీల పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో గల మెడికల్ కాలేజీ తరగతులను కూడా ప్రారంభించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, సదుపాయాలు, శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉండేవని అన్నారు. ఆరోగ్యశ్రీ /ఎన్టీఆర్ వైద్యసేవల్లో వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటళ్లు సేవలు నిరాకరించే పరిస్థితి ఏర్పడిందన్నారు ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందన్నారు. సంజీవని డిజిటల్ హెల్త్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డులు, ఏఐ సహాయంతో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తరించి కుటుంబానికి రూ.25 లక్షల వరకు భీమా కవరేజ్ పెంచామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 100 బెడ్ల హాస్పిటళ్లు పిపిపి మోడల్ లో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఏబిడిఎం కింద 11.95 కోట్ల హెల్త్ రికార్డులు లింక్ చేసి దేశంలోనే అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచామన్నారు. 202627 బడ్జెట్ లో వైద్య శాఖకు దాదాపుగా రూ.19,300 కోట్లు కేటాయించి ప్రభుత్వ వైద్యశాలలను ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ లో లింకు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పాలనలో జరిగిన నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 10మంది తన అనుచరులను వెంటబెట్టుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవని దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు సిపిఐ పోరాటం ఆగదు

**గుంటూరు మే 31 (మనసులో మాట)**

గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పట్టణ ప్రాంతాల్లో పేదలకు 2 సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని సిపిఐ డిమా డి, భారత కమ్యూనిస్టు పార్టీ అశోక్ నగర్ శాఖ సమావేశం 34 డివిజన్ శాఖ కార్యదర్శి ఆర్మిటి రామచంద్రుడు అధ్యక్షతన నేడు సాయంత్రం జరిగింది ఈ సమావేశానికి అతిథిగా హాజరైన సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాలాద్రి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరు నగరంలో వేలాదిమంది పేదలకు భూ పోరాటాల ద్వారా భూములను పంచిందని కానీ నేటికీ గుంటూరు జిల్లాలో వేలాదిమంది అర్హులైన నిరుపేదలు సొంత ఇల్లు లేక ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు నెరవేరుస్తారని ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరు నగర సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని అన్ని డివిజన్లో ఇళ్ల పట్టాలు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల అర్జీలను రాయడం జరుగుతుందని జూన్ 22వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరుగుతుందని వారు తెలియజేశారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగేటువంటి కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 112 వ జయంతి సభ, కాంశ్య విగ్రహావిష్కరణ జూన్ 6వ తేదీన గుంటూరు నగరంలో కృష్ణ నగర్ మెయిన్ రోడ్ లో గల చంద్ర రాజేశ్వరరావు పార్కు నందు ఉదయం 10:00 గంటలకు పెద్ద ఎత్తున జరుగుతుందని వారు తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజలు ఆ యొక్క కార్యక్రమంలో విరివిగా పాల్గొని నివాళులర్పించాలని, సభ విజయవంతంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న మాట్లాడుతూ జూన్ 25వ తేదీన మల్లయ్యలింగం భవన్లో జరగబోతున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు నగర మహాసభలకు ఈ శాఖ నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు శ్రీనివాసు, అనిల్ కుమార్, ఓలేటి సుశీల,గోపాలకృష్ణ, పాండురంగారావు పాల్గొన్నా



మనసులో మాట


# గుడిమెట్లలో పునర్నిర్మిత దేవాలయాల దర్శనం

నందిగామ , మే 31:మనసులో మాట

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో ఇటీవల పునర్నిర్మాణం చేసిన పలు గ్రామదేవతల ఆలయాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదివారం సందర్శించారు. ఆలయాల్లో కొలువుదీరిన దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. గ్రామంలో పునఃనిర్మించిన పాతపాటి అంకమ్మ తల్లి, నీలగిరి అంకమ్మ తల్లి, కాటమరాజు స్వామి, గంగమ్మ తల్లి దేవాలయాలను సందర్శించిన దేవినేని ఉమా, ఆలయాల అభివృద్ధికి కృషి చేసిన గ్రామస్తులు, దాతలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సంప్రదాయాలు, గ్రామదేవతల ఆరాధన ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.



అనంతరం గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతు సంక్షేమం, సాగునీటి రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే స్వర్గీయ దేవినేని రమణ కృషితో ప్రారంభమైన ప్రతిష్టాత్మక వేదాద్రి ఎత్తిపోతల పథకం రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ పథకానికి సంబంధించిన మరమ్మతు పనులు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతృత్వంలో ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ, వ్యవసాయ రంగానికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని పురాతన దేవాలయాల పునరుద్ధరణతో పాటు వాటి వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థులు ఆలయాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## నూతన వస్త్ర బహుకరణ వేడుకలో ఎమ్మెల్యే కొండయ్య దంపతులు

చీరాల మే 31( మనసులో మాట)

చిన్నారుల నూతన వస్త్ర బహూకరణ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు మద్దులూరు మాల కొండయ్య ధర్మపత్ని బాలకొండమ్మ దంపతులు హాజరైనారు. ఆదివారం తాడేపల్లి యస్ ఆర్ కన్వెన్షన్ నందు చిట్యాల కార్తిక్ యాదవ్ శ్రీమతి భావన యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుల నూతన వస్త్ర బహూకరణ (పంచల వేదిక) కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించడం జరిగింది. చిన్నారులను దేవుడు జీవిత కాలం చల్లగా చూడాలని దేవుని మనసారా కోరుకున్నారు. అంతేగాక పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈనాటి నూతన వస్త్ర బహుకరణ వేడుకలకు ఎమ్మెల్యే తో పాటు స్థానిక పార్టీ నేతలు ఉన్నారు.





# అసభ్య ప్రవర్తన ఆనందం కాదు... అది చట్టరీత్యా నేరం... పరివర్తనే శాశ్వత పరిష్కారం

- నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు
- మహిళా పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జరిగిన "ఆపరేషన్ పరివర్తన సదన్"

నరసరావుపేట మే 31 (మనసులో మాట)::

అసభ్య ప్రవర్తన అనేది ఆనందం కాదని, అది చట్టరీత్యా తీవ్రమైన నేరమని నరసరావుపేట డీఎస్పీ ఎం.హనుమంతరావు స్పష్టం చేశారు. నేరస్తులలో మార్పు తీసుకురావడమే పోలీసు శాఖ లక్ష్యమని, పరివర్తనే అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీపీ బి.రాజకుమారీ మార్గదర్శకత్వంలో పల్నాడు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి.కృష్ణారావు సూచనల ప్రకారం ఆదివారం నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో "ఆపరేషన్ పరివర్తన సదన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళలు బాలికల భద్రతను మరింత బలోపేతం చేయడం, లైంగిక నేరాల పునరావృతిని నిరోధించడం మరియు గతంలో నేరాలకు పాల్పడిన వారిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా లైంగిక నేరాల షీట్స్ నమోదైన వ్యక్తులతో డీఎస్పీ హనుమంతరావు ప్రత్యేకంగా సమావేశమై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చిన్నారుల భద్రతపై ప్రతి కుటుంబం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును ప్రస్తుతం పోలీసులు అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన 60 రోజుల లోపు చార్జిషీట్లు దాఖలు చేస్తున్నామని, 90 రోజుల లోపు కోర్టు విచారణ ప్రారంభమయ్యేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రత్యేక కోర్టుల ఏర్పాటు వల్ల ఇలాంటి కేసుల్లో ఏడాది లోపే తుది తీర్పులు వస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.ఎస్.ఓ.ఎస్. షీట్లు ఉన్న వ్యక్తులను హెచ్చరిస్తూ.. ప్రస్తుతం మీపై కేవలం నిఘా షీట్లు మాత్రమే ఉన్నాయని, భవిష్యత్తులో ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ నేరాలకు పాల్పడితే తక్షణమే రౌడీషీట్లు తెరుస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఒకరికి పడే శిక్ష సమాజంలో ఇతరులకు హెచ్చరికగా మారాలని, ప్రతి ఒక్కరిలో సానుకూల పరివర్తన రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సదస్సులో పాల్గొన్న మానసిక వైద్యులు న్యాయ నిపుణులు లైంగిక నేరాల వల్ల బాధితులు ఎదుర్కొనే మానసిక క్షోభను వివరించారు.కోపం నియంత్రణ వ్యక్తిత్వ వికాసం నైతిక విలువలు మరియు చట్టాలను గౌరవిస్తూ జీవించే విధానంపై నిందితులకు అవగాహన కల్పించారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే జీవితాలు ఎలా నాశనమవుతాయో వివరించారు. కార్యక్రమం ముగింపులో హాజరైన వారందరితో భవిష్యత్తులో సత్ప్రవర్తనతో ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ అవగాహన సదస్సులో నరసరావుపేట డీఎస్పీ ఎం.హనుమంతరావుతో పాటు సీనియర్ న్యాయవాది నజీమా ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సుస్మిత (ఎం.డి),ఆర్వీఆర్ కాలేజీ లెక్చరర్ రాజ్యలక్ష్మి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిని, వన్ టౌన్ సీఐ ఎస్.కె.టి. ఫిరోజ్, రూరల్ సీఐ ఎం.వి. సుబ్బారావు, దాచేపల్లి సీఐ ఎం. రాజేష్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ కృష్ణదేవరాయలు సహకారాన్ని అందిపుచ్చుకుంటున్న సన్నెగండ్ల గ్రామ రైతులు

**కారంపూడి, మే 31, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట:**

నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గం లోని గ్రామాల రైతులు పొలం బాటలను గురించి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలను అడిగిన వెంటనే స్పందిస్తూ ఆయా రైతుల గ్రామాలకు తన సొంత ఖర్చులపై జెసిబిలను పంపిస్తూ, రైతులుకు అండగా నిలబడుతున్నాడు. ఇదే కోవలో కారంపూడి మండలం సన్నిగండ్ల గ్రామం వాసులు తమ పొలం బాటల గురించి కృష్ణదేవరాయులకు వివరించిన వెంటనే జెసిబిలను పంపించి వాటికి అవసరమైన డీజిల్ ఖర్చు మాత్రమే రైతులు పెట్టుకునే విధంగా పొలం బాట్లను బాగుచేసుకునే విధంగా రైతులకు సహకరిస్తు



న్నారు. అలా మొదలైన పలంబాట అభివృద్ధి పనులలో భాగంగా బాటకిరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రహదారులను శుభ్రం చేశారు. ఇంకా వడ్డోరికుంట నుండి కొంగర లక్ష్మీనారాయణ పొలం వరకు, మరలా అక్కడనుండి గ్రామ శివారులో ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ వరకు జంగిల్ క్లియరెన్స్ చేసుకుంటూ, వర్షాల వల్ల వచ్చే వరద నీటిని పొలాలలో నుండి బయటకు పంపే విధంగా బాటకిరువైపులా సైడ్ కాలవల మాదిరి తవ్వించి ఆ మట్టిని బాటల్లో వేసారు. మరి ఒక పని,,చెరువు కట్ట వద్ద నుండి గుర్రం వారి కుంట వరకు జంగిల్ క్లియరెన్స్ చేసుకుంటూ, సైడ్ కాలువలు నిర్మించుకుంటూ బాటను వేశారు. ఈ రెండు పనులకు కాను సైడ్ కాలువల ద్వారా వచ్చిన మట్టి చాలక దానిపై మరస మట్టిని 300 ట్రిప్పుల వరకు తోలి పొలం బాట్లను బాగు చేసుకున్నారు. ఈ మూడు బాటలు కలిపి సుమారు అయిదు కిలోమీటర్ల వరకు ఉంటుందని చెప్తున్నారు. ఈ మూడు పనులకు గాను సుమారుగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు ఖర్చవుగా, వాటిని గ్రామంలో కాయిదా రూపంలో వచ్చిన నిధులలోనుండి తీసి గ్రామ అభివృద్ధి పనులకు ఉపయోగించటం జరిగిందని కారంపూడి మండలం ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గా డిపర్తి రమాదేవి పూర్ణయ్య మరియు గ్రామ రైతులు చెప్తున్నారు. ఇప్పటివరకు వర్షాకాలంలో బాటలు సరిగా లేక చాలా ఇబ్బందులు పడ్డామని పార్లమెంట్ సభ్యులు కృష్ణదేవరాయలు సహకారంతో గ్రామ రైతులు అందరము కలసి కష్టించి సుమారు ఐదు కిలోమీటర్ల మేర పొలం డొంక బాటలను బాగు చేసుకోగలిగామని సన్నిగండ్ల గ్రామ రైతులు చెబుతున్నారు.

---

# మేథాక్షేత్రంలో అక్షరబీజాలు చల్లిన గురువు అలి మాస్టారూ



- **ముస్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని**

**చిలకలూరిపేటమే 31 (మనసులో మాట):**

తరగతి గదినే తన ప్రపంచంగా భావించి.. ముప్పై ఐదేళ్ల పాటు విద్యార్థుల భవిష్యత్తును అక్షరజ్ఞానంతో తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయుడు షేక్ మొహమ్మద్ అలి ఆదివారం పదవీ విరమణ చేశారు. ఎస్జీటీగా ప్రయాణం ప్రారంభించి, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) వరకు సాగిన ఆయన విద్యా ప్రస్థానం అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పట్టణంలోని బీఆర్ఐజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సహోపాధ్యాయులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ భావోద్వేగభరితంగా సాగింది.

**సమకాలీనుల జ్ఞాపకాలు – గురువు స్థానమే శాశ్వతం**

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ రఫాని తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 90వ దశకంలో తామిద్దరం బీఈడీ పూర్తి చేసి ఒకేసారి ఉద్యోగాలకు ఎంపికయ్యామని, అలి అక్షరాలనే నమ్ముకుని ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లగా, తాను వ్యాపార, రాజకీయ రంగాల వైపు అడుగులు వేశానని చెప్పారు. చివరకు ఇద్దరం గ్రీన్ఇంక్ హోల్డర్స్‌గా విరమణ దశకు రావడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ఏ పదవి ఇచ్చే గౌరవమైనా తాత్కాలికమేనని, కానీ తరాల భవిష్యత్తును మార్చే గురువుస్థానం మాత్రమే చిరస్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. నిరంతరం చిరునవ్వుతో, నిగర్వి‌గా ఉంటూ విద్యార్థుల మనసు గెలుచుకున్న అరుదైన ఉపాధ్యాయుడు అలి అని కొనియాడారు.

**ఘన సత్కారం – భావోద్వేగ వీడ్కోలు**

సభలో ప్రసంగించిన మాజీ కమీషనర్ పెంచలయ్య, మాజీ కౌన్సిలర్లు ఆర్ హరిత, సయ్యద్ బషీర్, సాయిబాబా, ఎన్ హనుమంతరావు, షేక్ కుమీర్, కాలేషావలి, అలాగే రిటైర్డ్ పీఆర్‌టీయూ నాయకులు సీవీఎస్ మణి, యూటీఎఫ్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎంలు ఎ బ్రహ్మస్వాములు, కె సింగయ్య, జి సాంబశివరావు అలి అందించిన విద్యాసేవలను, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. అనంతరం ఉపాధ్యాయులు, ఆహూతులు అలిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. పాఠశాల హెచ్‌ఎం జి నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో హైస్కూల్ టీచర్లు పి శోభారాణి, గంగాధర్, పోపూరి లక్ష్మి, శామ్యూల్, నాగరాజు, ఏవీఎస్ నాయుడు, రమణారావు, ఖాజావలి, వెంకటేశ్వరరావు, చిలకలూరిపేట, నరసరావుపేట నియోజకవర్గాల్లోని పలు పాఠశా

---

# అధిక జ్యేష్ఠ మాసం - పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ



**ఇంద్రకీలాద్రి, మే 31 (మనసులో మాట):**

జై భవాని...జై జై భవాని నామస్మరణతో అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ కొనసాగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు ఎంతో వైభవంగా సాగిన గిరి ప్రదక్షిణిలో పాల్గొన్న వేలాది మంది అమ్మవారి భక్తులు. జై భవాని.. జై జై భవాని.. భక్తుల భక్తిశ్రద్ధల నామస్మరణతో మారుమోగిన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఇంద్ర కీలాద్రి కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్ దంపతులు కొబ్బరికాయలు కొట్టి గిరి ప్రదక్షణిను ప్రారంభించారు. వేలాది మంది భక్తులు అమ్మవారి గిరిప్రదక్షిణిలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అధిక జేష్ఠ్యమాస పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఆదివారం ఉదయం ఎంతో వైభవంగా జరిగింది. శ్రీ దుర్గా మల్లేశ్వరులు, శ్రీ విఘ్నేశ్వరుడు,శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వంటి సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. పౌర్ణమి రోజున సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రిగిరి ప్రదక్షిణ చేయడం మరింత శ్రేష్టమని పండిత ఉవాచ. పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవముగా ప్రారంభం అయింది. ఆలయ కార్యనిర్వహణాధికారి శీనానాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. దేవస్థానం స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ,ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాసశాస్త్రి తదితరులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ధర్మ ప్రచారం నిమిత్తం దేవస్థానం ఏర్పాటు చేసిన సంప్రదాయ తప్పెట్లు, కోలాట నృత్యప్రదర్శనలు, భజన సంకీర్తనా గానం వంటి కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా నిర్ణయించిన మార్గంలో సాగింది. ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి,కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలప్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరిప్రదక్షిణ కొనసాగింది. శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లో స్థానిక మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయధ్వానాలు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు అమ్మవారి కుంకుమ, ప్రసాదంను భక్తులకు దేవస్థానం నుండి అందజేయడమైనది.వేలాది మంది భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.

# అసభ్య ప్రవర్తన ఆనందం కాదు... అది చట్టరీత్యా నేరం..

- పరివర్తనే శాశ్వత పరిష్కారం
- నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు





**నరసరావుపేట జూన్ 1 (మనసులో మాట):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీపీ బి.రాజకుమారి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, పల్నాడు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి. కృష్ణారావు ఐపీఎస్ సూచనల మేరకు నేడు నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో *"ఆపరేషన్ పరివర్తన సదన్"* కార్యక్రమం నిర్వహించబడింది. సమాజంలో మహిళలు, బాలికల భద్రతను మరింత బలోపేతం చేయడం, లైంగిక నేరాల పునరావృతిని నిరోధించడం, అలాగే నేరాలకు పాల్పడిన వారిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో లైంగిక నేరాలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలు, బాధితులపై నేరాల ప్రభావం, సామాజిక బాధ్యత,వ్యక్తిత్వ వికాసం,కోప నియంత్రణ,నైతిక విలువలు, చట్టాలను గౌరవించే జీవన విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మానసిక వైద్యులు, న్యాయ నిపుణులు మరియు పోలీసు అధికారులు పాల్గొని విలువైన సూచనలు, సలహాలు అందించారు. ప్రతి వ్యక్తి మహిళలు మరియు చిన్నారుల గౌరవం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడినట్లయితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. *ఆపరేషన్ పరివర్తన సదన్* " కార్యక్రమం ద్వారా నేరస్తుల లో సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించి, వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో శాంతి, భద్రత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. డీఎస్పీ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ...** ఈ సందర్భంగా ఎస్.ఓ.ఎస్. (సెక్సువల్ ఆఫండర్స్ షీట్స్ ) నమోదైన వ్యక్తులతో నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ, గతంలో బాలురు, బాలికలు కలిసి స్వేచ్ఛగా ఆడుకునే వాతావరణం ఉండేదని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల భద్రతపై ప్రతి కుటుంబం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు.లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతోందని, అరెస్టుల అనంతరం 60 రోజుల లోపు చార్జిషీట్లు దాఖలు చేసి,90 రోజుల లోపు విచారణ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రత్యేక కోర్టుల ఏర్పాటు వలన ఇలాంటి కేసులు ఏడాది లోపే తుది తీర్పుకు వచ్చే అవకాశాలు పెరిగాయని తెలిపారు. అదేవిధంగా, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం మీపై రౌడీషీట్లు కాకుండా ఎస్.ఓ.ఎస్.షీట్లు మాత్రమే ఉన్నాయని, భవిష్యత్తులో మళ్లీ నేరాలకు పాల్పడినట్లయితే రౌడీషీట్లు తెరవబడతాయని హెచ్చరించారు.ఒకరికి పడిన శిక్ష సమాజంలోని ఇతరులకు హెచ్చరికగా, మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరిలో సానుకూల పరివర్తన రావాలని,మీలో వచ్చే మార్పు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ముగింపు లో హాజరు అయిన వారితో ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పి ఎం . హనుమంతరావు తో పాటు నరసరావుపేట సీనియర్ న్యాయవాది నజీమా ,డాక్టర్ సుస్మిత ఎం.డి (స్రైక్రియాటిస్ట్) ,ర్ వి ర్ కాలేజీ లెక్చరర్ రాజ్యలక్ష్మి , నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిని , నరసరావుపేట ఒకటవ పట్టణ సీఐ ఎస్క్ .టీ . ఫిరోజ్ , నరసరావుపేట రూరల్ సీఐ ఎం వి . సుబ్బారావు , దాచేపల్లి సీఐ ఎం .రాజేష్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు... జీ జీ హెచ్ సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వి సుందరా చారి


- న్యూరాలజీ ప్రధానాధిపతిగా చేసి గుంటూరు మెడికల్ కళాశాల ప్రధానోపాధ్యాయులుగా చేసి నేడు జీ జీ హెచ్ ప్రధాన పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టడం గర్వాంగా ఉంది...



**గుంటూరు జూన్ 1(మనసులో మాట ):**

గుంటూరు మెడికల్ కళాశాలలో చదువుకొని అదే కళాశాల ప్రిన్సిపల్ గా చేసి, దానికి అనుబందంగా వున్న ప్రభుత్వ ఆసుపత్రి పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టడం సంతోషం.రాబోయే రోజులలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆశయంతో పనిచేస్తున్నాను.పేదవాడు ప్రభుత్వం ఆసుపత్రికి ఎలాంటి భయం లేకుండా తనంతటా తానే స్వయంగా ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వెళ్లే విధంగా ముందుకు తీసుకువెళతాను... ఎంతటి వారైనా జీ జీ హెచ్ కి వచ్చి వైద్యం చేయించుకోవాలి, కార్పొరేట్ ఆసుపత్రుల కు వెళ్ళకూడదు ప్రభుత్వం ఆసుపత్రికే వెళ్లాలని ఆశభావం వ్యక్తం చేశారు...ప్రతినిత్యం 5వేల మంది రోగులు వచ్చి చూపించుకుంటున్నారు, దానికి తగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు..1

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




- ప్రాణాంతక అలవాటుకు స్వస్తి పలికే సమయం ఆసన్నమైంది

**చిలకలూరిపేట మే 31 (మనసులో మాట):**

పొగాకు ఆధునిక ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న నిశ్శబ్ద మృత్యుపాశం. ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటున్న ఈ వ్యసనంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించుకుంటున్నాము. ఈ సందర్భంగా ధూమపానం మరియు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే తీవ్ర అనర్థాలపై ప్రత్యేక కథనం.

**ఒక నిశ్శబ్ద మహమ్మారి**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రపంచంలో ఏటా సుమారు 80 లక్షల మందికి పైగా పొగాకు వినియోగం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. కేవలం నేరుగా పొగాకు సేవించేవారే కాకుండా, వారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే 'సెకండ్ హ్యాండ్ స్మోకర్లు' కూడా తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.

**ఆరోగ్యంపై పొగాకు ప్రభావం**

పొగాకులో ఉండే నికోటిన్ సహా సుమారు 7,000కు పైగా రసాయనాలు శరీరంలోని ప్రతి అవయవంపై విష ప్రభావాన్ని చూపుతాయి.ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక క్యాన్సర్లకు ప్రధాన కారణం పొగాకే. ధూమపానం రక్తనాళాలను దెబ్బతీసి, గుండెపోటు మరియు పక్షవాతం వచ్చే అవకాశాలను పెంచుతుంది. శ్వాసకోశ వ్యాధులు: దీర్ఘకాలిక బ్రోన్కైటిస్, ఆస్తమా మరియు ఊపిరితిత్తుల పనితీరు మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

**గర్భిణులపై ప్రభావం**: గర్భిణీలు పొగాకుకు దూరంగా ఉండటం అత్యవసరం, లేదంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్య సమస్యలతో జన్మించే ప్రమాదం ఉంది.

వ్యసనం నుండి బయటపడటం ఎలా?

పొగాకుకు బానిసలైన వారు ఒక్క రోజులో అలవాటును వదులుకోవడం కష్టమనిపించవచ్చు. కానీ సరైన సంకల్పం ఉంటే అసాధ్యమేమీ కాదు:

**కఠిన నిర్ణయం:** మానేయాలనే బలమైన సంకల్పాన్ని కలిగి ఉండండి.

వైద్యుల సలహా: నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ లేదా కౌన్సెలింగ్ కోసం వైద్యులను సంప్రదించండి.

**ఆహారపు అలవాట్లు**: ఎక్కువ నీరు త్రాగడం, పోషకాహారం తీసుకోవడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్తాయి.

**ఒత్తిడి నిర్వహణ:** యోగా, ధ్యానం మరియు వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని వ్యసనం వైపు మళ్లకుండా చూసుకోవచ్చు.

నేటి పిలుపు

**"పొగాకు వద్దు.. ఆరోగ్యం ముద్దు"** అనే నినాదంతో నేడు ప్రతి ఒక్కరూ పొగాకు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయాలి. కుటుంబ సభ్యుల భవిష్యత్తును, మీ ఆరోగ్యాన్ని పణంగా పెట్టకండి. పొగాకుకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవనాన్ని ఎంచుకోండి. నేటి తరం యువత పొగాకు బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. ఈ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక్క రోజుకే పరిమితం కాకుండా, ప్రతిరోజూ మనం ఈ పోరాటాన్ని కొనసాగించాలి. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి, మీ ప్రియతముల కోసం జీవించండి!

# మంగళగిరిలో యాదవ మహా ధర్నా




- రూ.6 వేల కోట్ల నిధులు, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్

**మంగళగిరి జూన్ 1(మనసులో మాట ):**

యాదవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ వర్గ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాసరావు యాదవ్ విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో పాటు రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. యాదవుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళగిరి పట్టణంలోని వితర్రావు హాస్పటల్ వద్ద గల శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి మహా ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన "చలో మంగళగిరి-యాదవ మహా ధర్నా" విజయవంతమైంది.రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్‌కు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించాలని, అమరావతిలో యాదవ భవన నిర్మాణానికి 10 ఎకరాల స్థలం, రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో యాదవ భవనాలు నిర్మించడంతో పాటు మంగళగిరి పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలని కోరారు.జనాభా నిష్పత్తి ప్రకారం యాదవులకు 35 ఎమ్మెల్యే, 5 ఎంపీ స్థానాలు కేటాయించాలని, యాదవుల జనాభా లెక్కలను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, ఆవులు, గేదెల కొనుగోలుకు పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల వరకు రుణాలు అందించాలని, 50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సీఆర్‌డీఏ పరిధిలో ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు విదేశీ విద్య అభ్యసించే యాదవ విద్యార్థులకు పూర్తి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. యాదవుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.యాదవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఆ వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో ఆ వర్గానికి అందాల్సిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన బడ్జెట్ కేటాయించి, స్వయం ఉపాధి పథకాలు, రుణాలు, శిక్షణ కార్యక్రమాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే మంగళగిరి పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు.ప్రభుత్వం యాదవుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యాదవుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కుమ్మరి రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయలు, జాతీయ అధ్యక్షులు మేకల రాములు, శివరామకృష్ణ యాదవ్, వెంకట గడ్డయ్య యాదవ్, బాలా శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రావు యాదవ్, రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పౌర గ్రంథాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం

- విద్యార్థుల్లో జ్ఞానం, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం
- విజ్ఞానంతో పాటు సృజనాత్మకతకు పదును పెడుతున్న శిబిరం
- వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు
- కార్టూన్ చిత్రలేఖన మెళకువలు నేర్పిన ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్

**మంగళగిరి జూన్ 1(మనసులో మాట ):**



విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరి పౌర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతున్న ఈ శిబిరంలో 80 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ వివిధ అంశాల్లో శిక్షణ పొందుతున్నారు.శిబిరంలో విద్యార్థులకు పఠనం, సాధారణ విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మక నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అంతే కాకుండా కార్టూన్ డ్రాయింగ్, చెస్, పేపర్ క్రాఫ్ట్, మట్టితో బొమ్మల తయారీ, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విజ్ఞానం వంటి అంశాల్లో నిపుణులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్నారు.కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కార్టూన్ చిత్రలేఖనంలోని మెళకువలను వివరించారు.కార్టూన్ల ద్వారా భావాలను ఎలా వ్యక్తీకరించాలో, చిత్రలేఖనంలో సృజనాత్మకతను ఎలా పెంపొందించుకోవాలో ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రత్యక్షంగా కార్టూన్లు గీసి చూపడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా ఈ శిబిరం విద్యార్థులకు ఉపయోగపడుతోందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. విద్యతో పాటు కళలు, నైపుణ్యాల అభివృద్ధికి అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొంటున్నారు. శిబిరం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచనా విధానం పెంపొందుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమానికి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్న ఈ వేసవి విజ్ఞాన శిబిరం జూన్ 6వ తేదీ వరకు కొనసాగనుందని, మరిన్ని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# వేసవి సెలవులు నేపథ్యంలో ఇంద్రకీలాద్రి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, మే 31 (మనసులో మాట) :**

ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ఆది దంపతుల సన్నిధిలో జేష్ఠ పౌర్ణమి ఆదివారము వేసవి సెలవులు సందర్భముగా తెల్లవారుజాము నుండే భక్తుల రద్దీ ముందు ఎన్నడూ లేని విధంగా బాగాపెరిగింది. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు భక్తులు కొండకు పోటెత్తారు. క్యూ లైన్లన్నీ కిక్కిరిసిపోయాయి.అంతరాలయ దర్శనం తాత్కాలిక నిలిపివేతభక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అంతరాలయ దర్శనాలను పూర్తిగా నిలిపివేశారు. కేవలం ముఖమండప దర్శనానికి మాత్రమే అనుమతించారు. అనంతరం పరిస్థితి అదుపులోకి రావడంతో మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత అంతరాలయ దర్శనాలను తిరిగి పునరుద్ధరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ కమిటీ ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తులు అలసటకు గురికాకుండా ఉండేందుకు మజ్జిగ, బిస్కెట్లు మరియు చల్లని తాగు నీటిని నిరంతరాయంగా, సమృద్ధిగా పంపిణీ చేశారు. దర్శన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూశారు. ప్రత్యేక విధుల్లో సిబ్బందిరద్దీని నియంత్రించడానికి ఆలయ వైదిక సిబ్బంది, భద్రతా సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులందరూ ప్రత్యేక విధుల్లో పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు సాఫీగా సాగాయి. భారీ రద్దీ ఉన్నప్పటికీ పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులా సమన్వయంతో అమ్మవారి దర్శన కార్యక్రమం అంతా ప్రశాంతంగా ముగిసింది.

ఇంద్రకీలాద్రి, మే 31 (మనసులో మాట) : ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ఆది దంపతుల సన్నిధిలో జేష్ఠ పౌర్ణమి ఆదివారము వేసవి సెలవులు సందర్భముగా తెల్లవారుజాము నుండే భక్తుల రద్దీ ముందు ఎన్నడూ లేని విధంగా బాగాపెరిగింది. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు భక్తులు కొండకు పోటెత్తారు. క్యూ లైన్లన్నీ కిక్కిరిసిపోయాయి.అంతరాలయ దర్శనం తాత్కాలిక నిలిపివేతభక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అంతరాలయ దర్శనాలను పూర్తిగా నిలిపివేశారు. కేవలం ముఖమండప దర్శనానికి మాత్రమే అనుమతించారు. అనంతరం పరిస్థితి అదుపులోకి రావడంతో మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత అంతరాలయ దర్శనాలను తిరిగి పునరుద్ధరించారు.

మనసులో మాట

# జూన్ నెల "యాంటీ మలేరియా మాసం

**గుంటూరు జూన్ 1(మనసులో మాట ):**

జూన్ 2026" గా నిర్వహిస్తున్నట్లు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన "మలేరియా నిర్మూలన వైపు - ఇప్పుడు మనం చేయగలం, తప్పక చేయాలి" (టూవార్డ్స్ ఎండ్ మలేరియా : నోవ్ వీ కెన్ , వ్ మస్ట్ ) అనే థీమ్‌కు అనుగుణంగా, నగరంలో మలేరియా రహిత లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దోమల ఉత్పత్తి స్థలాలను గుర్తించి నిర్మూలించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మలేరియాను పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. యాంటీ మలేరియా మాసం సందర్భంగా జూన్ నెలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని వార్డులలో ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర కేసులను గుర్తిస్తామని, దోమల



లార్వా నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపడతామని తెలిపారు. దోమల తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో క్రమపద్ధతిలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిల్వ నీటి కుంటలు మరియు బావుల్లో దోమల లార్వాలను నివారించేందుకు గంబూసియా చేపలను విడుదల చేస్తామని వెల్లడించారు. అలాగే ఇళ్ల పరిసరాల్లోని నీటి నిల్వలు, ఖాళీ డబ్బాలు, పాత టైర్లు, కూలర్లు తదితర దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. ప్రతి శుక్రవారం నగరవ్యాప్తంగా "డ్రై డే" పాటించడం ద్వారా నిల్వ నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంఘాలు మరియు కాలనీలలో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాలలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికైనా జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసునుకోవాలి




- **-డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోటి రత్నం.**
- **డీబీఆర్సీ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం..**

**రాజుపాలెం,మే 31 (మనసులో మాట):**

రాజుపాలెం మండలంలోని నెమలిపురి గ్రామ ఎస్సీ కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డిబీఆర్సీ) ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోటి రత్నం అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా కోటి రత్నం మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ బాల,బాలిక తప్పనిసరిగా విద్యను అభ్యశించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు.విద్య ద్వారా మాత్రమే సామాజిక,ఆర్థిక అభివృద్ధి సాధ్యమౌతుందని,విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుండి హాజరైన గోపి మాట్లాడుతూ... ప్రభుత్వం అమలుచేస్తున్న విద్యా పథకాలను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో పాఠశాల వయస్సు కలిగిన ప్రతీ చిన్నారి బడిలో చేరేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య అత్యంత ముఖ్యమని,చదువుతోనే మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు,విద్యార్థులు,కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డీబీఆర్సీ ప్రతినిధులను పలువురు అభినందించారు.

# హిమాలయాల సాక్షిగా చిలకలూరిపేట యువకుడి అద్భుత సాహసం!




**చిలకలూరిపేటమే 31(మనసులో మాట) :**

నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన యువకుడు షేక్ అబ్దుల్ రెహమాన్ అరుదైన సాహసంతో తెలుగువారి ఖ్యాతిని చాటారు. భారతదేశంలోనే అత్యంత ఎత్తైనదిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని 'బంగీ జంప్' లో పాల్గొని, ఆయన ఈ సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

గణపవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీవలి పెద్ద కుమారుడైన షేక్ అబ్దుల్ రెహమాన్, చిన్నప్పటి నుంచే సాహస క్రీడల పట్ల ఎంతో ఆసక్తిని కనబరిచేవారు. తాజాగా ఉత్తరాఖండ్‌లోని అత్యంత ప్రమాదకరమైన, ఎత్తైన లొకేషన్‌లో నిర్వహించిన ఈ బంగీ జంపింగ్‌లో ఎలాంటి భయం లేకుండా దూకి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అరుదైన రికార్డు!**

భారతదేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఈ సాహస క్రీడను విజయవంతంగా ముగించడం ద్వారా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది వీరుల సరసన అబ్దుల్ రెహమాన్ స్థానం సంపాదించుకున్నారు. హిమాలయ పర్వత శ్రేణుల నడుమ పల్నాడు పౌరుషాన్ని, తెలుగువారి ధైర్యాన్ని ప్రదర్శించి సురక్షితంగా ఈ సాహసాన్ని పూర్తి చేసిన షేక్ అబ్దుల్ రెహమాన్‌కు నాదెండ్ల మండలం, చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మరియు స్నేహితుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సాహసమే ఊపిరిగా ముందుకు సాగుతున్న యువ రత్నం షేక్ అబ్దుల్ రెహమాన్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# విజయవంతంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రేపల్లె (నిజాంపట్నం )మే 31 మనసులోమాట**




నిజాంపట్నం హైస్కూల్ లో పదవ తరగతి విద్యను అభ్యసించినటు వంటి 20002001 వ సంవత్సరం నాటి విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్నివిజయవం తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్య బుద్ధులు నేర్పినటువంటి గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సు లు పొందడం జరిగింది. 2000 2001 నాటి పూర్వ విద్యార్థులం దరూ కూడా వారి వారి కుటుంబ సభ్యుల సమేతంగా కార్యక్రమానికి హాజరై మరింత ఆహ్లాదకరమైన వా తావరణంలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జయప్రదంగా జరిగిం చారు. గురువులయినటువంటి ఆర్ ఆర్ సి మోహన్ రావు మాజీ ప్రధా నోపాధ్యాయులు వెంకటేశ్వర్ల రెడ్డి మాజీ మండల విద్యాశాఖ అధికారి, తెలుగు పండిట్ మరక సుబ్బారావు, ప్రకాశరావు, ఉమామహేశ్వరావు, మాణికుమార్, కొక్కిలిగడ్డ వెంకటే శ్వరరావు, వెంకటేశ్వరరావు పీడీ, మోహన్, కరీముల్లా పి టీ పాల్గొ న్నారు. 2026 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకుని అత్యధిక మార్పులు సాదించినటువంటి వి ద్యార్థులకు ప్రతిభ అవార్డులు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్ మం విజయవంతంగా జరగడానికి పూర్వ విద్యార్థుల అయినటువంటి గొడవర్తి శ్రీనివాస్ పోలి రాజ్, మేత్ర కిషోర్, సున్నంపూడి సుబ్బారావు, పీత వీర రాఘవయ్య, యేషయ్య, తిలక్, జిలాని, సైకం మధు, రత్నరా జు, పవన్ కుమార్, పుణ్యవతి, శివ కృష్ణారెడ్డి, శివ నాగులు, వెంకటేశ్వర మ్మతదితర విద్యార్థులు అందరు తమ తమ కుటుంబసమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి తమ తోటి స్నేహితుల పిల్లల చదువుల విషయంలో అన్ని విధాలా సహకారం అందిస్తామని రేపటి భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసి ఉన్నారు



# గుంతల మయంగా పాత మద్రాస్ రోడ్డు..

**మనసులో మాట న్యూస్ ,మే 31.ప్రత్తిపాడు:**

గతంలో హోమ్ మినిస్టర్ ప్రాతి నిధ్యం వహించిన ప్రాంతం, ఒక మినిస్టర్ ప్రాతినిధ్య వహించిన ప్రాంతం, నేడు గుంతల మయంగా మారింది. ఇది సా క్షాత్తు రాజధానికి అతి దగ్గరలో ఉన్న ప్రాంతం, ఒకప్పటి పాత మద్రాస్ రోడ్డు, ప్రత్తిపాడు నియో జకవర్గం ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామపంచాయతీ పరిధిలో గుంటూరు పర్చూరు ఓల్డ్ మద్రాస్ రోడ్ గుంతల మయంగా మారింది చిన్నపాటి వర్షానికి సముద్రాలను తలపి స్తుందిఒకపక్క రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు గుంతలు లేని రోడ్లను కూటమి ప్ర భుత్వం వచ్చిన తరువాత ఎక్కడ గుంటలు లేకుండా చూస్తామని హామీలు ఇస్తుంటే ప్రత్తిపాడు లో మాత్రం అందుకు విరుద్ధంగా గుంతల మయంగా మారిన రోడ్లు తాత్కాలికంగా ప్యాచ్ వర్క్ ల పేరుతో తూతూ మంత్రంగా వర్కులు చేసి బిల్లులు చేసుకుం టున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా సంబంధిత అధికారు లు గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తారని గ్రా మస్తులు చర్చించుకుంటున్నారు. పాలకులు మారిన మారని పాత మద్రాస్ రోడ్డు.

# అమరావతి లో సంఘ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

**భట్టిప్రోలు మే 31 మనసులో మాట :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరా వతిలో పద్మశాలీయ పురోహిత సంఘానికి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలని సమావేశం తీర్మానించింది.ఆం ధ్రరాష్ట్ర పద్మశాలీయ పురోహిత సంఘం కార్యవర్గ సమావేశం గోలి ప్రభాకర్ అధ్యర్యంలో వంగర చలమయ్య సిద్ధాంతి కార్య నిర్వహ ణలో ఆదివారం జరిగింది.స్థానిక పద్మశాలియ కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి పలువురు పద్మశాలీయ పురోహితులు పా ల్గొన్నారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు.జిల్లా వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణ యించారు.వేదం నేర్పించాలని,మ హిళ పురోహితుల కమిటీ ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. పద్మశా లీయ పురోహితులను దేవాలయాల లో పురోహితులు గా ప్రభుత్వం ని యమించాలని కోరారు.అనంతరం ఆమోదించి ప్రసంగించారు.



# నేడు సత్తెనపల్లిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సత్తెనపల్లి మే 31 (మనసులో మాట):**

సత్తెనపల్లి పట్టణంలోని పలు ప్రాం తాల్లో ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు 33/11KV సత్తెనపల్లి SS1 లో 11KV కొత్త బ్రేకర్ ఏర్పాటు కొరకు విద్యుత్ సరఫరా నిలిపివే యడం జరుగుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏ.ఈ జి. చిన్నకోటయ్య తెలిపారు. దీనివలన చెంచు కాలనీ ,రఘురామ నగర్,ఆంజనేయ స్వామి ఆలయం సెంటర్, బొడ్డు రాయి సెంటర్ , కుక్క అంతరాల బజార్,సుందరయ్య కాలనీ,భాస్కర్ రెడ్డి ప్లాట్లు,వడ్డవలి,గర్లపాడు రోడ్డు , శాస్త్రి నగర్, వీరాంజనేయ నగర్, శ్రీ రామ్ నగర్, వాల్మీకి నగర్, బోయ్య కాలనీ, రాజులా కాలనీ, విద్యుత్తు అంతరాయము జరుగుతుందని తెలి యపరచడమైనది . కావున విద్యుత్తు వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహక రించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి..

**మనసులో మాట న్యూస్,మే 31 ప్రత్తిపాడు:**

చిలకలూరిపేట నుండి గుంటూరు వెళ్తున్న బొలెరో AP 21K 1168,వాహనం,ఓబులనాయుడు పాలెం వద్ద ఆదివారం సాయంత్రం 4:15 గంటల సమయంలో అదు పుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదం లో చిలకలూరిపేట లోని సుభాని నగర్ మొదటి లైన్కు చెందిన షేక్. కరిముల్లా 42, అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, ప్రమాద సమయంలో వాహనంలోనే ఉన్న అతని భార్య సురక్షితంగా బయ టపడ్డారు. సంఘటన స్థలంలో పోలీసులు విచారణ చేపట్టారు.



# ఘనంగా జరిగిన ఇస్లామిక్ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు....

**మనసులో మాట న్యూస్ మే 31 గుంటూరు:**



గుంటూరు హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని మస్జిద్ఏఖుబా నందు ఇస్లా మిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. గత 40 రోజుల నుంచి జరుగు తున్న ఈ సమ్మర్ క్యాంప్ లో దాదాపు అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ నందు అరబిక్, ఉర్దూ తో పాటు అవసరమైన విద్యార్థులకు మ్యాథ్స్ కూడా నేర్పించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుక లకు ముఖ్య అతిథులుగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ షేక్ నాగూరు భాష, ప్రముఖ క్రికెటర్ అబ్దుల్ రషీద్, గుంటూరు డివిజన్ ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ షేక్ జిలాని , గుంటూరు 28వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ ఏ. అప్పారావు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని కొనియాడారు. ఉర్దూ నేర్చుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ వారు అందించిన "ఆవో ఉర్దూ సీఖే" పుస్తకం ఎంతగానో తో డ్పడిందని అన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపు నందు ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహు మతులు అందించడం జరిగినది. ముఖ్య అతిథులకు మసీదు కమిటీ వారు తరఫున ఘనంగా సన్మా నించడం జరిగింది. ఈ కార్యక్ మంలో మసీదు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.